



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :27 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 2 అక్టోబర్ 2024 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :27 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 2 OCTOBER 2024 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ఎక్కువమంది ఎంపీలను గెలిపించి మంచి పనిచేశారు



- నిన్న కర్నూలు జిల్లా పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం
- గ్రామసభలో మాట్లాడుతూ జగన్ పై విమర్శలు
- చెయ్యరాని పాపాలు, చెయ్యరాని తప్పులు చేశాడని వ్యాఖ్యలు
- ఇలాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ (అక్టోబరు 1) కర్నూలు జిల్లా పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసిందని మండిపడ్డారు. జగన్ వెళుతూ వెళుతూ ఖజానా ఖాళీ చేసి వెళ్లారని ఆరోపించారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు.

కానీ ప్రజలు ఎన్నికల్లో ఎంతో చైతన్యంతో ఓట్లు వేసి కూటమికి విజయం అందించారని కొనియాడారు. కూటమి తరపున ఎక్కువమంది ఎంపీలను గెలిపించి మంచి పని చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్ రూ.4 వేలు చేశామని, ఇప్పుడు ఒకటో తేదీ నాడే అధికారులు మీ ఇంటికొచ్చి పెన్షన్లు ఇస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పెన్షన్ల పంపిణీని శాశ్వతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఇప్పుడు ఉద్యోగులకు నెలనెలా జీతాలు, పెన్షన్లు ఇస్తున్నామని, ఇక నుంచి జీతాల కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని చెప్పారు.

అతడిని (జగన్) తాను పాబ్లో ఎస్కొబార్ తో పోల్చుతుంటానని, ఎస్కొబార్ పెద్ద స్మగ్లర్ అని, అమెరికాకు మత్తుపదార్థాలు స్మగ్లింగ్ చేసేవాడని వెల్లడించారు. ఎవరైనా ఎదురుతిరిగితే వివేకానందరెడ్డి మాదిరిగా ఎగిరిపోయేవాళ్లని వ్యాఖ్యానించారు. ఎస్కొబార్ ఇలాంటివి ఎన్నో చేసేవాడని, ఇతను (జగన్) కూడా ఎస్కొబార్ లాంటి వ్యక్తి అని చంద్రబాబు విమర్శించారు.

తన జీవితంలో అనేకమంది రాజకీయనేతలను చూశాను కానీ, ఇలాంటి వ్యక్తిని మాత్రం ఎక్కడా చూడలేదని అన్నారు. సొంత బాబాయ్ నే లెక్కలోకి తీసుకోని వ్యక్తి... మిమ్మల్ని, నన్ను లెక్కలోకి తీసుకుంటాడా అని వ్యాఖ్యానించారు. ఇతను చెయ్యరాని పాపాలు చేశాడని, చెయ్యరాని తప్పులు చేశాడని చంద్రబాబు ఘాటుగా విమర్శించారు. అయితే ఆ పాపాలు ప్రజల పట్ల శాపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.



## సుప్రీంకోర్టు ఎఫెక్ట్ తో సిట్ కు బ్రేక్..

**తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ దర్యాప్తు నిలిపివేత**

- శ్రీవారి లడ్డూలో జంతు కొవ్వు
- గత మూడ్రోజులుగా సిట్ విచారణ
- మొన్న సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తదుపరి విచారణ అనంతరం సిట్ దర్యాప్తు కొనసాగుతుందన్న డీజీపీ

వివరాలు 2లో..



## కానిస్టేబుల్ అభ్యర్థులకు శుభవార్త "

**2022లో... 6,100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్**



- ప్రిలిమ్స్ నిర్వహించి రిజల్ట్స్ కూడా వెల్లడించిన ప్రభుత్వం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో నిలిచిన రిక్రూట్ మెంట్
- ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో రిక్రూట్ మెంట్ కొనసాగింపు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో ఏడాదిన్నర క్రితం నిలిచిపోయిన కానిస్టేబుల్ నియామకాలను కూటమి ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కించింది. దీనిపై ఏపీ హోంమంత్రి అనిత మాట్లాడారు. 6,100 కానిస్టేబుల్ పోస్టుల నియామకంలో తదుపరి పరీక్షలను

వివరాలు 2లో..

## రిపోర్ట్ ఆధారంగానే చంద్రబాబు మాట్లాడి ఉంటారు



- తిరుమల లడ్డూపై చంద్రబాబు వ్యాఖ్యలపై పురందేశ్వరి స్పందన
- అధికారులతో సమీక్ష తర్వాతే మాట్లాడి ఉంటారని వ్యాఖ్య
- వారధి కార్యక్రమం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి అన్న పురందేశ్వరి

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిం దనే రిపోర్ట్ ఆధారంగానే... ఆ విషయాన్ని ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పి ఉంటారని

వివరాలు 2లో..

## ఏపీలో మద్యం షాపులు బంద్.. మందుబాబులకు తీవ్ర ఇబ్బందులు!



- మొన్నటితో ముగిసిన వైన్ షాప్స్ కాంట్రాక్టు ఉద్యోగుల కాలపరిమితి
- విధులకు హాజరు కాలేమన్న కాంట్రాక్టు ఉద్యోగులు
- ఈ నెల 12 నుంచి కొత్త మద్యం పాలసీ

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో మందుబాబులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వైన్ షాపులు బంద్ కావడమే దీనికి కారణం. వైన్ షాపుల్లో పని చేసే కాంట్రాక్టు ఉద్యోగుల కాలపరిమితి

వివరాలు 2లో..

## ఇక చాలు.. ప్రజల కోసం చేయాల్సిన పనులు చూడండి



- కొత్త భక్తుడికి పంగనామాలెక్కువ!: ప్రకాశ్ రాజ్ మరో ట్వీట్
- ఇటీవల వెలుగులోకి వచ్చిన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం
- పవన్ ను ఉద్దేశించి ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలు
- తాజాగా చేసిన ట్వీట్ తో మరోసారి ఆసక్తి రేకెత్తించిన వైనం

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో తిరుమల లడ్డూ వివాదం రేపిన రాజకీయ దుమారం ఇప్పట్లో సద్దుమనిగేలా కనిపించ ట్లేదు... ఈ అంశంపై దాఖలైన పలు పిటీషన్లపై సోమవారం ( సెప్టెంబర్ 30, 2024 ) విచారణ జరిపిన సుప్రీంకోర్టు... దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. రాజకీయాల్లోనే కాకుండా సినీ ఇండస్ట్రీలో కూడా దుమారం రేపిన ఈ అంశంపై నటుడు ప్రకాష్ రాజ్

## ఏపీలో 1.48 కోట్ల రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార పంపిణీ

- కందిపప్పు, పంచదార పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్న మంత్రి నాదెండ్ల
- కందిపప్పు కిలో రూ.67, పంచదార అర్ధ కిలో రూ.17 అని వెల్లడి
- నిత్యావసరాలు అందరికీ అందుబాటులో ఉండాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుదారులందరికీ ఈ రోజు నుంచి కందిపప్పు, పంచదార కూడా ఇస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కందిపప్పు, పంచదార పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇందులో భాగంగా కందిపప్పు కిలో, పంచదార అర్ధ కిలో అందిస్తామని

వివరాలు 2లో..

## అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమల కొండపైకి బయల్దేరిన పవన్ కల్యాణ్...

- అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు చేసిన పవన్ కల్యాణ్
- పవన్ రాకతో అలిపిరి మెట్ల మార్గంలో పటిష్ట బందోబస్తు
- నేడు తిరుమలలో ప్రాయశ్చిత్త దీక్ష విరమించనున్న డిప్యూటీ సీఎం




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ్ తిరుపతి చేరుకున్నారు. జనసేన శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. ఆయన రేపు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు చేసి, కాలినడకన మెట్ల

వివరాలు 2లో..

## మతంతో సంబంధం లేదు.. ఆ నిర్మాణాలు తొలగించాల్సిందే



- రోడ్లపై ఉన్న ఆలయాలు, దర్గాలు, గురుద్వారాలు తొలగించాల్సిందే: సుప్రీంకోర్టు
- ప్రజల భద్రతే ముఖ్యమని తేల్చిచెప్పిన అత్యున్నత న్యాయస్థానం
- బుల్డోజర్ జస్టిస్ పై దాఖలైన పిటిషన్ల విచారణలో కీలక వ్యాఖ్యలు
- భారతదేశంలో అన్ని మతాలకూ సమాన ప్రాధాన్యం ఉంటుందని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ప్రజల భద్రతే ముఖ్యం తప్ప మత విశ్వాసాలు కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. భారతదేశం లౌకిక దేశమని గుర్తుచేస్తూ రోడ్లను ఆక్రమించిన ఆలయాలు, దర్గాలు, గురుద్వారాలు.. ఏ మతానికి చెందిన కట్టడాలైనా సరే తొలగించాల్సిందేనని తేల్చిచెప్పింది. ప్రజల భద్రత విషయంలో రాజీ ధోరణి ఎట్టి పరిస్థితుల్లోనూ కూడదని వివరించింది. ఈమేరకు బుల్డోజర్ జస్టిస్ కు వ్యతిరేకంగా దాఖలైన

వివరాలు 2లో..

## చంద్రబాబులాంటి వెన్నుపోటుదారులు దేవుడిని, మతాన్ని వాడుకుంటారు

- చంద్రబాబుపై మరోసారి విమర్శలు గుప్పించిన విజయసాయి
- హిందూమతాన్ని నమ్మడం, వాడుకోవడం రెండూ వేరువేరని వ్యాఖ్య
- నిజమైన హిందువు దేవుడిని, మతాన్ని నమ్ముతాడన్న విజయసాయి

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మరోసారి ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. హిందూమతాన్ని నమ్మడం, వాడుకోవడం ఈ రెండూ వేరువేరని ఆయన పేర్కొన్నారు. నిజమైన హిందువు దేవుడిని, హిందూ మతాన్ని నమ్ముకుంటాడని... రాజకీయ అజ్ఞాని, చంద్రబాబులాంటి వెన్నుపోటుదారులు రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకునే వాళ్లు దేవుడుని, మతాన్ని వాడుకుంటారని విమర్శించారు. వైసీపీ పాలనలో తిరుమల లడ్డూలో కల్తీ

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# పశ్చిమ ఆసియాలో యుద్ధమేఘాలు...

హిజ్ బొల్లా పై ఇజ్రాయిల్ దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే సిరియాపై అమెరికా దాడులు మొదలు పెట్టింది. అమెరికా బలగాలు సిరియా పైన విరుచుకుపడుతున్నాయి. ఇప్పటివరకు తాము జరిపిన వైమానిక దాడుల్లో 37 మంది ఉగ్రవాదులు చనిపోయారని అమెరికా వెల్లడించింది. వీరంతా కూడా ఇస్లామిక్ స్టేట్ గ్రూప్, ఆల్ ఖైదా అనుబంధ సంస్థలకు చెందిన వారిని వివరించింది. చనిపోయిన వారిలో ఇద్దరు ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ ఉగ్రవాద సంస్థకు చెందిన కీలక నాయకులు ఉన్నారని పేర్కొంది.. ఆల్ ఖైదా కు అనుబంధంగా ఉన్న హుర్రాస్ ఆల్ దీన్ గ్రూప్ కు చెందిన సీనియర్ ఉగ్రవాది.. మరో ఎనిమిది మందిని టార్గెట్ గా అమెరికా దాడులు చేసింది. వాయవ్య సిరియా ప్రాంతంలో వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో 37 మంది హతమయ్యారు. అందులో ఓ సీనియర్ ఉగ్రవాది అమెరికాకు వ్యతిరేకంగా? ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ కు చెందిన ఫైటర్లకు శిక్షణ ఇస్తున్నాడు. అయితే తమ నిఘా వర్గాల ద్వారా ఈ సమాచారం తెలియడంతో అమెరికా అప్రమత్తమయింది. వెంటనే దాడులకు రంగం సిద్ధం చేసింది. అత్యధిక ఆయుధ సామగ్రితో వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ శక్తి సామర్థ్యాలు పూర్తిగా దెబ్బతిన్నాయని అమెరికా వెల్లడించింది. " మా ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదు. మిత్రపక్షలకు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తే సహించేది లేదు. ప్రపంచ వ్యాప్తంగా శాంతికి విఘాతం కలిగించే పనులు చేస్తే ప్రతిఘటన తీవ్రంగా ఉంటుంది. ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ మాత్రమే కాదు.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఎవరికైనా ఇదే గతి పడుతుందని" అమెరికా హెచ్చరించింది. అయితే సిరియా నుంచి అమెరికా బలగాలు వెళ్లిపోయిన తర్వాత ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ భారీగా భూభాగాన్ని తన ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఇటీవల మళ్ళీ కార్యకలాపాలు ప్రారంభించినట్టు అమెరికాకు సమాచారం అందింది. దీంతో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ విస్తరించకుండా ఉండడానికి అమెరికా దాడులు మొదలు పెట్టింది. ఏకంగా 37 మంది ఉగ్రవాదులను హతమార్చినట్టు ప్రకటించింది. అమెరికా దాడులు నేపథ్యంలో సిరియాలో దాదాపు 900 మంది భద్రతా సిబ్బందిని నియమించింది. అక్కడ వారు విస్తృతంగా తనిఖీలు మొదలుపెట్టారు. ఉగ్రవాదులను హతమార్చుకుంటూనే.. బంకర్లు, సెల్లార్లు, ఇతర నిర్మాణాలలో ఉగ్రవాదుల జాడ కోసం తనిఖీలు చేస్తున్నారు. మొత్తంగా అటు హిజ్ బొల్లా పై ఇజ్రాయిల్ దాడులు చేస్తుండడం.. ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ ఉగ్రవాదులను ఏరి పారేయడానికి అమెరికా సిరియాపై దాడులు చేస్తుండడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తత ఇజ్రాయిల్ దళాలు భీకర దాడులు చేస్తున్నాయి..హెజ్ బొల్లా ను కోలుకోకుండా బాంబుల వర్షం కురిపిస్తున్నాయి.. ఇప్పటికే హెజ్ బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా ను హతమార్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిని హెజ్ బొల్లా అధికారికంగా ఇంతవరకూ ధృవీకరించలేదు. మరోవైపు ఇజ్రాయిల్ సైన్యం అంతకంతకు దూకుడు కొనసాగిస్తోంది. బాంబుదాడులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో హెజ్ బొల్లా కు పరోక్షంగా అండదండలు అందించిన ఇరాన్ ఒక్కసారిగా అప్రమత్తమైంది. ఇజ్రాయిల్ తో గత అనుభవాల నేపథ్యంలో ఇరాన్ తన సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ ని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి..అంతర్జాతీయ సమాజం నుంచి ఒత్తిడి వస్తున్నప్పటికీ ఇజ్రాయిల్ ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. లెబ నాన్ రాజధాని బీ రూట్ లో హెజ్ బొల్లా ప్రధాన కార్యాలయం పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడులలో హెజ్ బొల్లా చీఫ్ నస్రల్లా చనిపోయినట్టు తెలుస్తోంది.. దీనిని ఇజ్రాయిల్ రక్షణ విభాగం ఇప్పటికే ధ్రువీకరించింది. హెజ్ బొల్లా చీఫ్ ఆ సమయంలో సమావేశం నిర్వహిస్తున్నట్టు ఇజ్రాయిల్ వర్గాలకు సమాచారం అందింది. దీంతో మరో మాటకు తావులేకుండా బాంబులతో దాడి చేసింది. బాంబుల దాడి వల్ల భవనం పూర్తిగా నేలమట్టం అయింది. " మేము అనుకున్న లక్ష్యం పూర్తయింది. భవనం పూర్తిగా నేలమట్టం అయింది. నస్రల్లా ఇకపై భయభ్రాంతులకు గురి చేయడు. ఉగ్రవాద కార్యకలాపాలు చేపట్టలేడు.. అతడు ఇక గతం తాలూకు జ్ఞాపకమే" అంటూ ఇజ్రాయిల్ వార్ రూమ్ ప్రకటించింది.."ఆపరేషన్ న్యూ ఆర్డర్" మిషన్ విజయవంతమైన ప్రకటించింది.నస్రల్లా కన్నుమూసిన నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా హెజ్ బొల్లా తన మిత్రపక్షలతో అంతర్గత సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తోంది.. ఇజ్రాయిల్ వరుసగా దాడులు చేస్తున్న నేపథ ఖమేనీ అత్యవసరంగా తన నివాసంలో సుప్రీమ్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ తో సమావేశమయ్యారు. ఆ తర్వాత ఆయన ఒక సందేశం విడుదల చేశారు.."హెజ్ బొల్లా కు అండగా ఉండాలి. దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలి.. ఈ ప్రాంతం భవిష్యత్తును దూకుడుగా ఉన్నవారు నిర్ణయిస్తారు.. అందులో హెజ్ బొల్లా మొదటి స్థానంలో ఉంటుందని" ఖమేనీ తన సందేశంలో పేర్కొన్నారు.. కాగా, ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో హెజ్ బొల్లా కు తీవ్ర నష్టం వాటిల్లుతోందనే వార్తలు వినిపిస్తున్నాయి.. ఈ క్రమంలో ఇరాన్ నేరుగా ఇజ్రాయిల్ తో తలపడే అవకాశం కనిపిస్తోంది..లెబనాన్ కు తన దళాలను పంపిస్తోంది.."1981 మాదిరిగానే ఇజ్రాయిల్ దేశంతో నేరుగా పోరాడేందుకు తమ బలగాలను లెబ నాన్ కు పంపిస్తామని" ఇరాన్ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాతో వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో ఏ క్షణంలో ఏం జరుగుతుందోననే భయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

# మతంతో సంబంధం లేదు.. ఆ నిర్మాణాలు తొలగించాల్సిందే

- మొదటి పేజీ తరువాయి
పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు మంగళవారం ఈ వ్యాఖ్యలు చేసింది.

**ఇదీ కేసు...**
ఏదైనా నేరానికి పాల్పడిన వ్యక్తుల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తోందనే ఆరోపణలు ఇటీవల పెరిగాయి. అత్యాచారం, హత్య కేసులలో నిందితుల ఇంటిపైకి బుల్డోజర్లను పంపిస్తోందని పలు రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు వినిపిస్తున్నాయి. యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. నేరం జరిగిన ఒకటి రెండు రోజుల్లో పలు కారణాలు చూపిస్తూ నిందితుల ఇళ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇది 'బుల్డోజర్ జస్టిస్' అంటూ సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతోంది. దీనిని కోర్టులు ఆక్షేపించాయి. ఒకవేళ నిందితుడు నేరానికి

పాల్పడినా సరే ఇంటిని కూల్చడం సరికాదని వ్యాఖ్యానించాయి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. బుల్డోజర్ జస్టిస్ ను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను మంగళవారం సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ విచారించారు.రాష్ట్ర ప్రభుత్వాల తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. ఒకటీ రెండు సంఘటనల ఆధారంగా న్యాయస్థానం ఓ అంచనాకు రావద్దని కోరారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి ముందుగా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ కట్టడాలని తేల్చాక నోటీసులు ఇచ్చి కూల్చివేస్తున్నట్లు వివరించారు. ఏదో ఒక ఘటననో, ఓ వర్గం వారి ఆరోపణలతోనో కూల్చివేతలు అక్రమమని భావించవద్దని కోరారు. దీనిపై స్పందించిన సుప్రీం బెంచ్... మనది లౌకిక దేశమని గుర్తుచేస్తూ మత విశ్వాసాలకన్నా ప్రజల భద్రతే ముఖ్యమని గతంలోనూ పలు తీర్పుల్లో స్పష్టం చేసినట్లు తెలిపింది. రోడ్లపై ఉన్న మతపరమైన కట్టడాలను తొలగింపును కోర్టు సమర్థించిందని గుర్తుచేసింది. నిందితుల ఇళ్ల కూల్చివేత విషయంలోనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, ఆక్రమణల తొలగింపు చట్టప్రకారమే జరగాలన్నదే ధర్మాసనం అభిప్రాయమని పేర్కొంది.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు శుభవార్త

- మొదటి పేజీ తరువాయి
ప్రారంభిస్తున్నామని... 5 నెలల్లో శారీరక సామర్థ్య పరీక్షలు పూర్తి చేస్తామని చెప్పారు. %oశ్రీజూతీఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో పూర్తి వివరాలు ఉంటాయని వెల్లడించారు.
గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా కానిస్టేబుల్ నియామక ప్రక్రియ వాయిదా పడింది. గత వైసీపీ ప్రభుత్వం 2022లో 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ప్రిలిమ్స్ నిర్వహించి, ఫలితాలు సైతం వెల్లడించారు. 2023 జనవరిలో ప్రాథమిక రాత పరీక్ష నిర్వహించగా... 95,208 మంది ఉత్తీర్ణులయ్యారు. అయితే ఆ తర్వాత నిర్వహించాల్సిన పీఎంటీ, పీఈటీ దశలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వల్ల బ్రేక్ పడింది.కానిస్టేబుల్ అభ్యర్థులకు ఇది గుడ్ న్యూస్: మంత్రి నారా లోకేశ్కాగా, కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ ప్రక్రియ మళ్లీ ప్రారంభిస్తామని హెూంమంత్రి అనిత ప్రకటించడంపై ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. దీనిపై ఆయన ప్రకటన విడుదల చేశారు."అర్ధాంతరంగా నిలిపివేసిన కానిస్టేబుల్ నియామక పరీక్ష ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తున్నామని ప్రకటించిన హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత గారికి ధన్యవాదాలు. ప్రిలిమినరీ పరీక్ష తరువాత రిక్రూట్ మెంట్ రెండవ దశలో జరగాల్సిన శారీరక దారుఢ్య పరీక్షలు వేర్వేరు కారణాలతో వాయిదా పడటం వల్ల తాము పడుతున్న

ఇబ్బందులను %-%ప్రజాదర్బార్%-%కు వచ్చిన నిరుద్యోగులు నా దృష్టికి తీసుకొచ్చారు. వీరి వినతిని పరిశీలించాలని హెూం మంత్రి గారికి పంపగా, వారు సానుకూలంగా స్పందించి రిక్రూట్ మెంట్ ప్రక్రియలో తరువాత దశలు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇది కానిస్టేబుల్ అర్హత పరీక్ష పాసైన నిరుద్యోగులకు చాలా సంతోషకరమైన సమాచారం" అని నారా లోకేశ్ ప్రకటించారు.

## సుప్రీంకోర్టు ఎఫెక్ట్ తో సిట్ కు బ్రేక్..

పెన్ పవర్ డెస్క్: ఏపీలో తిరుమల లడ్డూ వివాదం రేపిన రాజకీయ దుమారం పీక్స్ కి చేరింది. ఈ వివాదంపై దాఖలైన పలు పిటీషన్లపై సోమవారం ( సెప్టెంబర్ 30, 2024 ) విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల లడ్డూ వివాదంపై ఏర్పాటు చేసిన సిట్ కు తాత్కాలికంగా బ్రేక్ వేస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ సర్కార్. అక్టోబర్ 3వ తేదీ వరకు సిట్ విచారణ అవుతున్నట్లు ప్రకటించింది ప్రభుత్వం.సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న క్రమంలో సిట్ దర్యాప్తును అవుతున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో కేసు తీవ్రత వల్లే సిట్ వేశామని, గురువారం ( అక్టోబర్ 3,2024 ) సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాల ప్రకారం తదుపరి దర్యాప్తు ఉంటుందని తెలిపారు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు.కాగా.. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు సీఎం చంద్రబాబును ఇరకాటంలో పడేశాయి. తిరుమల లడ్డూ తయారీ కోసం కల్తీ నెయ్యి వాడినట్లు ఎక్కడా ఆధారాలు లేవని...కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా ఉంచాలని పేర్కొంది. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. ఈ అంశంపై తదుపరి విచారణను గురువారానికి ( అక్టోబర్ 3, 2024 ) వాయిదా వేసిన ధర్మాసనం ఏ తీర్పు వెల్లడిస్తుందా అన్నది ఆసక్తిగా మారింది.

## ఏపీలో 1.48 కోట్ల రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార పంపిణీ

- మొదటి పేజీ తరువాయి
తెలిపారు. కిలో కందిపప్పు ధర రూ.67, అర్ధ కిలో పంచదార రూ.17గా నిర్ణయించామని చెప్పారు. ఈ పంపిణీ ద్వారా 1,48,43,671 మంది రేషన్ కార్డుదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. నిత్యావసరాలు అందుబాటు ధరల్లో ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. "కూటమి ప్రభుత్వం పాలన మొదలైనప్పటి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు నిత్యవసరాలు అందుబాటు ధరల్లో ఉంచేలా చూడాలని పౌర సరఫరాల శాఖకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో రెండుమార్లు బియ్యం, కందిపప్పు ధరలు తగ్గించేలా చూశాం. రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో కిలో కందిపప్పు దేశవాళీ రకం రూ.150కి, బియ్యం (స్టీమ్డ్ %-% బీపీటీ/సోనా మసూరి)

రూ.48, బియ్యం (పచ్చి %-% బీపీటీ/సోనా మసూరి) రూ.47కి విక్రయించేలా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. ఇటీవల సంభవించిన వరదల సమయంలో బాధితులకు బియ్యం 25 కేజీలు, నూనె 1 లీటరు, పంచదార 1 కేజీ, కందిపప్పు 1 కేజీ, ఉల్లిపాయలు 2 కేజీలు, ఆలుగడ్డ 2 కేజీలు అందించాం" అని వివరించారు.

## చంద్రబాబులాంటి వెన్నుపోటుదారులు దేవుడిని, మతాన్ని వాడుకుంటారు

- మొదటి పేజీ తరువాయి
జరిగిందని, లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ఏపీ ప్రభుత్వం, హిందూ సంఘాలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అంశం దేశ వ్యాప్తంగా దుమారం రేపింది. సుప్రీంకోర్టులో కూడా ఈ అంశంపై విచారణ జరిగింది. లడ్డూ నాణ్యతపై సెకండ్ ఒపీనియన్ తీసుకోకుండా మీడియాతో సీఎం మాట్లాడారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబుపై విజయసాయి విమర్శలు గుప్పించారు.

## ఇక చాలు.. ప్రజల కోసం చేయాల్సిన పనులు చూడండి

- మొదటి పేజీ తరువాయి
మరోసారి స్పందించారు. తాజాగా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన ప్రకాష్ రాజ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు పరోక్షంగా చురకలంటించారు.కొత్త భక్తుడికి పంగనామాలెక్కువ కదా.. ఇక చాలు, ప్రజల కోసం చెయ్యవలసిన పనులు చూడండి అంటూ ప్రకాష్ రాజ్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కాగా.. తిరుమల లడ్డూ వివాదంపై దాఖలైన పిటీషన్లపై తదుపరి విచారణను గురువారానికి ( అక్టోబర్ 3, 2024 ) వాయిదా వేసిన సుప్రీంకోర్టు.. ఈ అంశంపై వెళ్ళడించే తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## ఏపీలో మద్యం షాపులు బంద్.. మందుబాబులకు తీవ్ర ఇబ్బందులు!

- మొదటి పేజీ తరువాయి
మొన్నటితో ముగిసింది. అయినప్పటికీ మరో 10 రోజుల పాటు షాపులను తెరవాలని కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం కోరింది. అయితే, ప్రైవేట్ వైన్ షాపులు వస్తున్నాయని... దీంతో, 10 రోజుల తర్వాత తమ ఉద్యోగాలు ఉండవని కాంట్రాక్టు ఉద్యోగులు చెపుతున్నారు. ఈరోజు నుంచి విధుల్లోకి రాలేమని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా 3,240 వైన్ షాపులు మూతపడ్డాయి. వైన్ షాపులు బంద్ కావడంతో మందుబాబులకు బార్లకు వెళ్లడం మినహా మరో దారిలేకుండా పోయింది. బార్లలో ధరలను భరించలేని వారు... మందు లేక పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది!మరోవైపు, ఈ నెల 12 నుంచి నూతన ఎక్సైజ్ పాలసీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వైన్ షాపులు ఏర్పాటు కానున్నాయి. ఈ రోజు ఉదయం 11 గంటల నుంచి వైన్ షాపులకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమయింది. దరఖాస్తులను

ఆన్ లైన్, ఆఫ్ లైన్ రెండు విధానాల్లో స్వీకరిస్తున్నారు. ఈ నెల 11న మొత్తం 3,396 వైన్ షాపులకు లాటరీ తీస్తారు. టెండర్ దరఖాస్తు రుసుము రూ. 2 లక్షలు కాగా... వైన్ షాపులు దక్కించుకున్న వారు లైసెన్స్ ఫీజుల కింద రూ. 50 లక్షల నుంచి రూ.85 లక్షల వరకు చెల్లించాల్సి ఉంటుంది. రెండేళ్ల కాలపరిమితితో వైన్ షాపులను ప్రభుత్వం మంజూరు చేస్తోంది.

## అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమల కొండపైకి బయల్దేరిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజీ తరువాయి
మార్గంలో తిరుమల బయల్దేరారు. పవన్ వెంట ఆయన మిత్రుడు , ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కూడా ఉన్నారు. పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో, అలిపిరి మెట్ల మార్గంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటీవల తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం తెరపైకి వచ్చిన నేపథ్యంలో, పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఆయన రేపు తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని, తన ప్రాయశ్చిత్త దీక్షను విరమించనున్నారు. ఇక ఎల్లుండి సాయంత్రం తిరుపతిలో పవన్ కల్యాణ్ వారాహి సభను నిర్వహించనున్నారు.

## తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతం చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో కేఏ పాల్ పిటిషన్



కోట్లాది మంది భక్తులు వచ్చే తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తిరుమల లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. కేవలం 744 మంది క్యాథలిక్స్ ఉండే వాటికన్ సిటీ ప్రత్యేక దేశంగా ఉందని... కోట్లాది మంది భక్తులు వచ్చే తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా చేస్తే తప్పేముందని ప్రశ్నించారు.
100 రోజుల కూటమి ప్రభుత్వ పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తిరుమల లడ్డూ వివాదాన్ని సీఎం చంద్రబాబు తీసుకొచ్చారని పాల్ విమర్శించారు. లడ్డూ నాణ్యతపై జూలై నెలలో ల్యాబ్ రిపోర్ట్ వస్తే... దాని గురించి సెప్టెంబర్ లో మాట్లాడటమేమిటని ప్రశ్నించారు.
లడ్డూ వ్యవహారంపై సుప్రంకోర్టులో జరుగుతున్న విచారణలో మధ్యంతర ఉత్తర్వులను కోరుతూ పిటిషన్ వేశానని కేఏ పాల్ తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ వంటి నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. వీరు లడ్డూ గురించి మాట్లాడకుండా ఆదేశాలు జారీ చేయాలని తన పిటిషన్ లో కోరానని వెల్లడించారు. లడ్డూలో కల్తీ జరగకుండానే జరిగిందని చెబుతున్నారని... భక్తుల్లో గందగోళం సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు.

## రిపోర్ట్ ఆధారంగానే చంద్రబాబు మాట్లాడి ఉంటారు

- మొదటి పేజీ తరువాయి
ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. అధికారులతో సమీక్ష చేసి, నిర్ధారించుకున్న తర్వాతే ఆయన మాట్లాడి ఉంటారని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు ఎలా అమలవుతున్నాయనేది కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని అన్నారు. మీరు ఎందుకు అలా మాట్లాడారు? అని ముఖ్యమంత్రిని అడిగే హక్కు కోర్టులకు ఉందా అనే విషయంపై అందరూ ఆలోచన చేయాలని చెప్పారు. విజయవాడలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో వారధి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పురందేశ్వరి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలను ఇస్తున్నారని పురందేశ్వరి చెప్పారు. భూ సమస్యలపై ఎక్కువ వినతి పత్రాలు వస్తున్నాయని... వాటిని జిల్లా కలెక్టర్లకు పంపిస్తున్నామని తెలిపారు. వారధి అనే కార్యక్రమం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తుందని చెప్పారు.

# గాలికి వదిలేసిన గ్రామ సచివాలయం

- పట్టించుకోని ఇంజనీర్ శాఖ అధికారులు..
- కానరానీ గుత్తేదారుడు..



**అనంతగిరి,పెన్ పవర్, అక్టోబరు01:**గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో నూతన సచివాలయ భవనాలు పూర్తిస్థాయిలో నిర్మిస్తూ ఉపయోగంలో ఉంటే ఈ భీంపోలు పంచాయతీకి చెందిన గ్రామ సచివాలయం మాత్రం ఇప్పటికి గాలిలో తేలుతుందనీ స్థానిక పంచాయతీ ప్రజలు ప్రభుత్వ అధికారులపై గుత్తేదారుడుపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.ప్రభుత్వ అధికారుల లోపమా లేక గుత్తేదారుడు నిర్లక్ష్యమా అనేదానిపై ఇప్పటికీ అర్థం కాని పరిస్థితికి ఏర్పాడిందని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా నిరూపయోకంగా ఉన్న సచివాలయ భవనాన్ని తక్షణమే అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో ఈ యొక్క గ్రామ సచివాలయ భవనము నిర్మించి వినియోగంలోకి తీసుకురావాలనీ స్థానిక పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
10 YEAR ANNIVERSARY 2014 - 2024
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# "మఠంభీమవరం"లో విద్యుత్ సరఫరా "పునరుద్ధరణ"...!




కటిక చీకటిలో భయం భయంగా మఠంభీమవరం ప్రజలు

కొయ్యూరు పెన్ పవర్ సెప్టెంబర్ 29: గత కొన్ని రోజులుగా మండలంలోని అతిమారుమూల మఠంభీమవరంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో విష సర్పాలు గ్రామంలో హల్ చల్ చేస్తున్నాయని గిరిజనులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో తీవ్ర కటిక చీకటిలో గడుపుతున్నామని, పురుగు, పుట్రా గ్రామాల్లోకి ప్రవేశించే ప్రమాదం ఉందని విద్యుత్ శాఖ సిబ్బందికి చెప్పినప్పటికీ స్పందించలేదని వాపోతున్నారు. ఆదివారం మఠంభీమవరం మొదటి వీధిలో ఓ ఇంట్లోనికి విషసర్పం ప్రవేశించిందని, అదృష్టవశాత్తు గుర్తించడంతో ప్రమాదం నుంచి పడ్డామని, లేకుంటే ప్రాణ నష్టం సంభవించేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరుతున్నారు.

epaperpenpower.in
30 Sep 2024 - Page 2

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్1:**
"కటిక చీకటిలోభయం భయంగా మఠం భీమవరం ప్రజలు " అనే శీర్షికన సోమవారం "పెన్ పవర్ " లో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. విద్యుత్ శాఖ డీఈ ఆదేశాలతో, కొయ్యూరు ఏఈ నాగేశ్వరరావు నేతృత్వంలో మఠం భీమవరం గ్రామంలో విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు నిర్వహించారు. విద్యుత్ వైరు షార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, మరమ్మతులు చేసి సమస్యను అధిగమించడం జరిగిందని విద్యుత్ ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. కాగా గ్రామంలో విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టడం పట్ల గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు.

# రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్ ,విశాఖపట్నం, అక్టోబర్ 01 :** రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అభిప్రాయపడ్డారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో పెట్టుబడులను తగ్గించి, అధిక దిగుబడిలతో రైతులకు లాభసాటి వ్యవసాయం చేయడమే పొలం పిలుస్తోంది ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భీమిలి మండలం రాజుల తాళ్ల వలసలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ, అనుబంధ రంగాల రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని,పరిష్కరించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి మంగళ, బుధవారాల్లో గ్రామాలకు వెళ్లి అక్కడి పాడి, మత్స్య, ఉద్యానవన రైతులతో మాట్లాడటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు తదితర సమస్యలు పరిష్కరించడం జరుగు . తుందని అన్నారు. దీని ద్వారా రైతుల ఖర్చును తగ్గించి, అధిక దిగుబడి వచ్చేలా చేయడం, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించ డం, ఇన్పుట్స్ అందించనున్నట్లు చెప్పారు. వీటితో పాటు వ్యవసాయ యాంత్రీకరణకు కావలసిన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నా రు. రాబోయే రోజుల్లో రైతులు కోరినట్లుగా వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుం దని, ప్రస్తుతం చాప్ కట్టర్లు వంటివి సబ్సిడీపై ఇస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కోరిన రైతులందరికీ చాప్ కట్టర్లు మంజూరు చేస్తామని అన్నారు. ఏపీఎంఐపి ద్వారా బోర్లు ఉన్నచోట ఉద్యానవన పంటలన్నింటికీ డ్రిప్, స్ప్రింకర్స్ ను రానున్న రోజుల్లో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దానిపై సర్వే జరుగుతుం దని, గతంలో మంజూరు చేసిన వాటి పనితీరు ను పరిశీలించి, అందరికీ అందుబాటు లోకి తెస్తామని అన్నారు. తొలుత ఈ క్రాప్ లో నమోదు చేసిన పంటలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల జెడీలు కె.అప్పల స్వామి,రామకృష్ణ, శాస్త్రవేత్త శ్రీలత, ఏపిఎంఐపి పీడీ మన్మధరావు, ఏపి సిఎన్ఎఫ్ డిపిఎం ఎ.మోహనరావు, వ్యవసాయ శాఖ ఏడీ విజయ ప్రసాద్, ఉద్యానవన అధికారి స్వాతి, తహసీల్దార్ రామారావు, స్థానిక వ్యవసాయాధికారి శివ కోమలి,జెడ్పీటీసి జి.వెంకటప్పడు, వివిధ శాఖల స్థానిక అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన పక్కాగా ఉండాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్

### జిల్లాలో ఇంటింటా ఓటర్ల సర్వే 99.50% పూర్తి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్







స్టాఫ్ రిపోర్టర్, విశాఖపట్నం, అక్టోబర్ 01 : జిల్లాలో చేపడుతున్న సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన పక్కాగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లను కోరారు. అమరావతి నుంచి మంగళవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, డీఆర్వో కె.మోహన్ కుమార్ భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటా సర్వే, స్వీప్, పోలింగ్ స్టేషన్ల పెంపు , పెండింగ్ ఫారాలు తదితర అంశాలపై సీఈఓ కలెక్టర్లను అడిగి వివరాలు తెలుసు కున్నారు. కమిషన్ మార్గ దర్శకాలను అనుసరించి నిర్దేశించిన గడువులోగా కార్యక్రమాలు అన్నిటిని పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జిల్లాలో 99.50 శాతం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు తెలిపారు. అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన పక్కాగా చేపడుతున్నట్లు చెప్పారు. జాబితాలో సవరణల కొరకు వచ్చిన దరఖాస్తుల్లో 8,744 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, అక్టోబర్ 5వ తేదీలోగా వాటిని పరిష్కరిస్తామని అన్నారు. బిఎల్ఓ స్థాయిలో ఉన్న 11 వేలు దరఖాస్తులపై విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసినట్లు చెప్పారు. వీటిలో 2,850 మంది మృతి చెందిన ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని, మిగిలినవి త్వరలో పరిశీలన లో ఉన్నాయన్నారు. పోలింగ్ స్టేషన్ల పెంపుపై రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించా మని, వాటి వివరాలను సమర్పించ నున్నట్లు తెలిపారు. స్వీప్ కార్యక్రమంపై ఇప్పటికే ముందస్తు ప్రణాళిక ను సిద్ధం చేసామని కలెక్టర్ సీఈఓకు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, భీమిలి ఆర్డిఓ ఎస్. భాస్కర్ రెడ్డి,ఏఈఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు

# డిఆర్ డిపోకై సిపిఐ నేతల అభ్యర్ధన ...!





వెంటనే స్పందించి మంజూరు చేసిన సీఎం చంద్రబాబు

**కొయ్యూరు,పెన్ పవర్అక్టోబర్1:** 'రాజు తలచుకుంటే దెబ్బలకు కరువా 'అన్న చందంగా, సీఎం తలుచుకుంటే పనులకు కరువా అన్నట్లుంది.డిఆర్ డిపో కావాలని రాష్ట్ర సిపిఐ నేతలు కోరిన మరుక్షణమే, సీఎం చంద్రబాబు డిఆర్ డిపో మంజూరు చేసిన అరుదైన సంఘటన ఇది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మంప పంచాయతీ, అతి మారుమూల టిటోరాళ్లవీధి, రాళ్లగడ్డ దొడ్డవరం, గొడుగులమ్మ బంధ, పి.గంగవరం గ్రామాల గిరిజనులు ప్రతినెలా రేషన్ సరుకులపై, మంప గ్రామానికి సుమారు 15 కిలోమీటర్ల పైబడి దూరం రాకపోకలు సాగించాల్సిందే. అయితే ఈ గ్రామాలకు ప్రత్యేకంగా సబ్ డి ఆర్ డిపో ఏర్పాటు చేయాలని ఆ గ్రామాల గిరిజనులతో పాటు, మాజీ ఎంపీటీసీ, టిడిపి నేత బి.శివరామరాజు రాష్ట్ర సిపిఐ నేతలు రామకృష్ణ, జెవి సత్యనారాయణమూర్తి, పొట్టిక సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా, సోమవారం సిపిఐ నేతలు సీఎం చంద్రబాబును కలిసి డిఆర్డిపోకై ప్రత్యేకంగా వినతిని అందించారు. దీనితో వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన ఆ గ్రామాలకు సబ్ డిఆర్ డిపోను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రెవెన్యూ అధికారులు ఆర్ఎస్ డిటి అప్పన్న, విఆర్ఓ పండయ్య , సేల్స్ డీలర్ తదితరులు ఈ గ్రామాల గిరిజనులకు రేషన్ సరుకులు అందజేసి, తద్వారా సబ్ డిఆర్ డిపోను ప్రారంభించారు. కాగా సమస్య చెప్పిన వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు తీరును సిపిఐ నేతలతో పాటు, ఈ గ్రామాల గిరిజనులు కొనియాడుతున్నారు.

# హెూంగార్డు కుటుంబానికి బాసటగా నిలిచిన జిల్లా ఎస్పీ దీపిక



**అనకాపల్లి, పెన్ పవర్, అక్టోబరు :** అనారోగ్యంతో మృతి చెందిన హెూంగార్డు కుటుంబానికి అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ బాసటగా నిలిచారు. అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో స్టీల్ ప్లాంట్లో డిప్యూటేషన్లో పని చేస్తూ..అనారోగ్యంతో మృతి చెందిన హెూంగార్డు పైలా అప్పలనాయుడు, పోలీసు శాఖకు చేసిన సేవలను గుర్తించి, వారి కుటుంబాన్ని ఆదుకునే దిశగా ఆయన కుమారుడు శ్రీనివాసుకు మంగళవారం కారుణ్య నియామకం కింద హెూంగార్డు గా ఉద్యోగం ఇప్పించి, ఉద్యోగ నియామక ఉత్తర్వుల పత్రాలను జిల్లా ఎస్పీ దీపిక బాసటగా నిలిచి, తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డు విధులకు సంబంధించి మరియు పోలీసు ఉద్యోగం యొక్క విలువలను, నేటి సమాజంలో నడుచుకో వలసిన తీరును నియామకపు ఉత్తర్వులు పొందిన వ్యక్తికి వివరించారు. ఉద్యోగంలో చేరే మొదటిరోజు ఎంతటి ఉత్సాహంతో విధులకు హాజరు అవుతారో అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగాలని కోరారు. తన తండ్రి మృతి చెందిన 3 నెలలు వ్యవధిలోనే, ఎస్పీ స్పందించి, తనకు పోలీస్ శాఖలో హెూంగార్డు ఉద్యోగం ఇప్పించి, తమ కుటుంబానికి ఆసరా కల్పించి నందుకు శ్రీనివాసు కృతజ్ఞతలు తెలుపుతూ, అంకిత భావంతో, ఉద్యోగ నిర్వహణ చేస్తానని తెలిపారు.

## డాక్యార్డ్ ఎంప్లాయిస్ ప్రత్యామ్నాయ మార్గం పరిష్కారం

● డాక్ యార్డ్ సందర్శించిన ఎమ్మెల్యే గణబాబు





**విశాఖ ములగాడ, పెన్ పవర్, అక్టోబర్ 01 :** నేవెల్ డాక్యార్డ్ లో వేలాదిమంది ఉద్యోగస్తులు లిసర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిడ్జి మీదగా ఇప్పుడు పునర్నిర్మాణం జరుగుతున్న కారణంగా కాన్వెం ట్ జంక్షన్ మరియు మేఘన పేట, అశోక పార్క్ నుంచి వచ్చే ఎంప్లాయిస్ షీలా నగర్ వెళ్లి తిరిగి కృష్ణ గేటుకి రావడం వల్ల 13 కిలోమీటర్లు అద నంగా ప్రయాణించడమే కాకుండా భారీ వాహ నాల మధ్య ప్రయాణించడం వల్ల ఆక్సిడెంట్ల య్యి ఒక ఎంప్లాయ్ మరణించడం మరియు చాలా గాయపడరు జరిగిందని గణబాబు గారికి వివరించారు.

అలాగే ప్రత్యామ్నాయ తాత్కాలిక పరిష్కారం ఎస్బిసి వద్ద మేఘాద్రి గేటు అలాగే విజయన గరం గేటు మీదగా నేవల్ ఎంప్లాయిస్ కి అను మతి ఇవ్వాలని కోరిన వివిధ సంఘాల జాయింట్ ట్రేడ్ యూనియన్ కమిటీ.

## రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించిన పోలీసులు





**కురుపాం: పెన్ పవర్ అక్టోబర్ 01 :** మండలం లో నీలకంఠపురం గ్రామం వద్ద వాహనదారులు కు రోడ్ సేఫ్టీ పై అవగాహన మీటింగ్ ని పోలీస్ లు నిర్వహించారు ఈ అవగాహన కార్యక్రమం లో నిలకంఠపురం ఎస్సై నీలకంఠ రావు మాట్లాడుతూ వాహనదారులు తప్పని సరిగా లైసెన్స్ కలిగివుండి, హెల్మెట్ దరించివుండలి. ప్రతి వాహనాన%శీ% సరైన పత్రాలు కలిగి ఉండాలని, అలాగే దసరా పండగ సందర్భంలో వాహనాలు పై వెళ్లే టప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని హెచ్చరించారు

అలాగే దసరా పండగ సందర్భంగా బంధువుల ఇళ్లకు వెళ్లే వారు ఇంట్లో విలువైన ఆభరణాలు పట్ల తగుజాగ్రత వహించాలని, మీరు వెళ్తున్న సమాచారాన్ని పోలీస్ స్టేషన్ కు అందివ్వగరన తెలియచేశారు

## అంతర్ జిల్లా బదిలీ లను నిలుపుదల చేయాలి



**కురుపాం పెన్ పవర్ అక్టోబర్ 01:** పార్వతీపురం మన్యం జిల్లాలో గుమ్మలక్ష్మీపురం , కురుపాం,జియ్యమ్మవలస, కొమరాడ మండలాల్లో విధులని నిర్వహిస్తున్న పంచాయితీ సెక్రటరీ, విలేజ్ రెవెన్యూ అధికారులు లను రాజకీయ ఒత్తులతో అంతర్ జిల్లా బదిలీ చేయడం చాలా దారుణమని వీరి నియామక జీఓ లో గిరిజన ప్రాంతములోని గిరిజనులే పని చేయాలని అని ఉన్నప్పట్టికీలి చట్టాలకు వ్యతిరేకంగా, రాజకీయానికి అనుకూలంగా బదిలీలు చేపట్టారు. అయితే ఇందులో 14మంది గిరిజన మహిళా పంచాయతీ సెక్రటరీ ఉన్నరని ఈ బదిలీలు పై పాలకులు,అధికారులు పునరాలోచన చేసి అంతర్ జిల్లాలకు పంచాయితీ సెక్రటరీ విలేజ్ రెవెన్యూ అధికారులకు బదిలీలు నిలుపుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘాలు ఐకాస తరుపున డిమాండ్ చేసారు, లేని పక్షంలో దీనిపైన ప్రభుత్వ, అధికారులు పై పోరాటం తప్పదని ఒక ప్రకటన లో తెలిపారు,ఈ కార్యక్రమం లో ఆరిక చంద్రశేఖర్ ,పల్లా సురేష్ ,ఇంటికుప్పల రామకృష్ణ,పాలవలస భగవాన్ కిల్లక హరికృష్ణ ,రాయల సోములు పాల్గొన్నారు.౹

## సింహాద్రి ఎన్టిపిసిలో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి .

**పరవాడ(పెన్ పవర్) అక్టోబర్ 1:** సింహాద్రి ఎన్టీపీసీలో మంగళవారం కాంటాక్ట్ కార్మికుడు మృతి చెందాడు. రోజు లాగానే విధులకు హాజరైన పడాల నాగేశ్వర రావు(55) అనే హౌస్ కీపింగ్ కార్మికుడు ఉదయం 11.30 గంటల సమయంలో శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతూ గుండె నొప్పి లాగా పడి పోగా వెంటనే సూపర్వైజర్ రామకృష్ణ ఇతరులు వచ్చి సిపిఆర్ చేసి మొదట దీపంజలి నగర్ హాస్పిటల్ కు తీసుకు వెళ్ళి అటు తర్వాత అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయమై మృతుడు నాగేశ్వరరావు కుమారుడు పడాల లక్ష్మణ్ ఇచ్చిన రిపోర్ట్ పై పరవాడ సిఐ మల్లికార్జున రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాక మృతుడి కుటుంబానికి ఎన్టిపిసి యాజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని పలు కార్మిక సంఘాల నాయకులు ఎన్టీపీసీ వద్ద ఆందోళన చేశారు. దీనిపై ఎన్టిపిసి యాజమాన్య ప్రతినిధులు ఎవరు స్పందించకపోవడం పట్ల మృతుని కుటుంబ సభ్యులు, కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి





● స్వచ్ఛతాహి సేవలో 87 వార్డును ప్రథమ స్థానంలో ఉంచుదాం
● వార్డ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం

**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 01:** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం అన్నారు. గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో సిద్ధార్థ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ముందుగా బాబా సాహిబ్ అంబేత్కర్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ మనం పారేసే వ్యర్థ పదార్థాలను మన బాధ్యతగా నిర్దేశించిన ప్రదేశాల్లో పారవేయాలని, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే మనకు ఎటువంటి రోగాలకు వ్యాపించవు అని అన్నారు. స్వచ్ఛతాహి సేవ లో మన వార్డును ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని కోరారు. ఇప్పటికే తిరుముల నగర్ రాష్ట్ర.మరియు జాతీయ స్థాయి అవార్డులు పొందారని , 87 వ వార్డు స్మార్ట్ వార్డు అవ్వాలి అంటె అందరు భాగస్వామ్యం అవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సెక్రెటరీ సత్తిబాబు,జాన్ రమేష్, జోసెఫ్, కడుపుట్ల శ్రీను, దాలయ్య,పాల్, బలిరెడ్డి నాగేశ్వరరావు,గురవయ్య, కళ్యాణ్ చక్రవర్తి, లోవరాజు, ఆశీర్వాదం, త్రినాధ్,మూర్తి, మాటూరి రాము,పరమానందయ్య, విశ్వేశ్వరరావు, తిరుమల నగర అసోసియేషన్, సిద్ధార్థ నగర్ అసోసియేషన్, సానిటరీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జర్రెల ప్రాథమిక ఆసుపత్రికి సొంత నిధులతో బెడ్లు వితరణ

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచెల రామకృష్ణ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉపాధ్యాయుడు లోచల రామకృష్ణ తన సొంత నిధులతో సుమారు 20వేల రూపాయలు వెచ్చించి బెడ్లను కొని ఆసుపత్రికి వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా లోచల రామకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం ఆసుపత్రిని సందర్శించినప్పుడు రోగులు పడుకునే బెడ్లు అధ్వానంగా ఉన్నాయని, అక్కడ పడుకుంటే రోగులు అసౌకర్యానికి గురి అవుతూ ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని చాలామంది రోగులు తన దృష్టికి తీసుకొని వచ్చారని,మనసు చలించి సుమారు 20వేల రూపాయలతో బెడ్లనుకొని ఆసుపత్రికి వితరణగా ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు ముర్ల వెంకటరమణ తో పాటు స్థానిక సర్పంచ్,ఎంపీటీసీలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ



**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 01:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పింఛన్ ల పంపిణీ కార్యక్రమం 65 వ వార్డులో ఉత్సాహంగా సాగింది.తెల్లవారు జాము ఆరో గంటకి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మరీ ఫించన్ సొమ్మును అందజేశారు.ఎమ్మెల్యే,రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచన మేరకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పర్యవేక్షణలో వార్డు నాయకులు,సచివాలయ సిబ్బంది,ఆర్పీలు దగ్గరుండి పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అర్హులైన అందరికీ పింఛన్లను అందజేయడం జరుగుతుంది అన్నారు.వృద్ధులు,వితంతువులు,దివ్యా%శీ%గులు,ఒంటరి మహిళలు ఇలా లబ్ధిదారులకు ప్రతి నెలా ఒకటో తారీఖున ఉదయం ఆరింటికే ఇళ్లకు వెళ్లి పింఛన్ అందజేస్తున్నామని చెప్పారు.లబ్ధిదారుల్లో భరోసాన్నిచ్చే%శీ%దుకే కూటమి నేతలంతా కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొ%శీ%టున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు రట్టి వాసు,సింగంపల్లి దేముడు,కాకి స్వరూప రాణి,వెంకటేశ్వరరావు,భాజపా,జనసేన,తెదేపా నాయకులు,సచివాలయ సిబ్బంది,ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## 66వ వార్డులో సామాజిక పింఛన్ల పంపిణీ





**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్ 01:** మహావిశాఖ నగరపాలక సంస్థ 66 వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం గాజువాక శాసనసభ్యుడుపల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు . లబ్ధిదారులు కూటమి ప్రభుత్వాన్ని ఇచ్చిన మాట ప్రకారము ఒకటో తారీఖున పెన్షన్లను పంపిణీ చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయంలో మెలుకువలు గురించి వివరించిన ఏవో





**సాంకేతిక పరిజ్ఞానం అందుపుచ్చుకొని అధిక దిగుబడులు సాధించాలి**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో జీకే వీధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైతులకు వ్యవసాయ మెలుకువలను వివరించారు. ఉదయం జీకే వీధిలో, మధ్యాహ్నం చిన్నజడుమూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు మాట్లాడుతూ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందుపుచ్చుకొని అధిక దిగుబడుల సాధనకు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో మెలకువలను గురించి రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మండల టిడిపి అధ్యక్షులు ముక్కలి రమేష్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు బత్తుల సిద్ధార్థ మార్క్, అంపురంగి చంటిబాబు, అంపురంగి రాజారావు,మొట్టడం వెంకటేష్, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## "గాంమల్లుదొర " వారసులను ప్రభుత్వం ఆదుకోవాలి

అల్లూరి గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామలవరలక్ష్మి



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్1:**
మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు ప్రధాన అనుచరుడైన, తొలిఎంపీ గాం మల్లుదొర వారసులను గుర్తించి, వారిని ప్రభుత్వం తగువిధంగా ఆదుకోవాలని అల్లూరి గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె మండలంలోని మర్రివాడ పంచాయతీ, గుడ్లపల్లి గ్రామం వెళ్లి, గాంమల్లుదొర మనవరాళ్లయిన కొప్పుల చంద్రావతి, పొత్తూరు లక్ష్మి కుటుంబీకులతో ఆమె చర్చించారు. తమను ప్రభుత్వం గానీ, మరేతర సంఘంగానీ గుర్తించలేదని, గాం మల్లుదొర మనవరాళ్లయిన తాము ప్రస్తుతం ఆదరణకు నోచుకోక దుర్భరజీవితం గడుపుతున్నామని ఈ సందర్భంగా మల్లుదొర వారసులైన కొప్పుల చంద్రావతి, పొత్తూరు లక్ష్మి కుటుంబీకులు వాపోయారు. ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తమ సమస్యను విన్నవించామని, తమ వంశవృక్షం కూడా సమర్పించామని తెలిపారు. దీనికి స్పందించిన శ్యామల వరలక్ష్మి ఆ వారసుల సమస్యను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లూరి గిరిజన సేవా సంఘం సభ్యుడు మాకాడ బూర్గులయ్య పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విజయ దుర్గ దేవి దసరా ఉత్సవాలు

కరపత్రాలను ఆవిష్కరించిన ఆలయ చైర్మన్ దొడ్డి రమణ





**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 01:** జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ లో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలకు సంబందించి కరపత్ర ఆవిష్కరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, పెంటకోట నాగేశ్వరరావు, మిత్రని అప్పల రెడ్డి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతిప్ చంద్ర నేతృత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడును.ముఖ్య నాయకులు మాట్లాడుతూ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయంలో శ్రీ విజయ దుర్గా దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు ఎంతో చక్కగా నిరసిస్తారని. అలాగే తొమ్మిది రోజులు అమ్మవారిని ఒక్కొక్క అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా అలంకరణ జరగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆరవ తేదీ ఉదయం 8 గంటల నుండి సుదర్శన హోమం జరుపబడును ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని పూజా కార్యక్రమాలలో హాజరయ్యి వేయడం జరిపించుకుంటారని స్వామి వారి కృపతో ఆపిల్ అవుతారని ఇంత మంచి కార్యక్రమానికి మమ్మలను ఆహ్వానించడం చాలా సంతోషకరమైన వారన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ కొండలరావు, బి. ఉషారాణి, కె. జానకి, హిమజ, వరలక్ష్మి, చిట్టెమ్మ, నాగమణి, కే భవాని, స్వాతి, మంగమ్మ, సంతు, వై చిన్నమ్మలు, ఏ.కాంతమ్మ, కె. లక్ష్మమ్మ, ఎం.గవర్ లక్ష్మి,జి. పద్మావతి, చాముండేశ్వరి, జి .కుమారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# అంతర్జాతీయ కాఫీ దినోత్సవ వేడుకలు

**చింతపల్లి అక్టోబర్ 1 పెన్ పవర్ :-** చింతపల్లి కేంద్ర కాఫీ బోర్డ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కాఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంతర్జాతీయంగా కాఫీ యొక్క ప్రాముఖ్యత, మార్కెట్ విలువ, ఏజెన్సీ ప్రాంతంలో పండుతున్న కాఫీ విలువ, కాఫీ తయారి మరియు అనుసరించవలసిన నైపుణ్య పద్ధతులపై కాఫీ బోర్డు అధికారులు రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు జైతి ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజన కాఫీ రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని, కాఫీకి మార్కెట్లో పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా గిరి రైతులు కాఫీ సాగును మెరుగుపరచుకోవాలని, దాంతోపాటు అంతర పంటలను తగిన విధంగా సంరక్షించుకోవాలని సూచించారు. అనంతరం కాఫీ బోర్డ్ సిబ్బంది ఈ వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రాంతీయంగా పండిన కాఫీ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ




కార్యక్రమంలో కాఫీ బోర్డ్ ఉద్యోగులు జేఎల్వో ప్రదీప్ కుమార్ ఐటీడీఏ నుంచి కాఫీ ఏడి అశోక్ బాబు, కాఫీ బోర్డు సిబ్బంది, ఐటీడీఏ సిబ్బంది, ఎఫ్ పి ఓ, ఎఫ్.పి.సి సభ్యులు, కాఫీ రైతులు పాల్గొన్నారు.

# ఒకటో తారీఖున ఎన్టీఆర్ భరోసా



**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 01**

జీవీఎంసీ 66 వార్డులో, అవ్వ తాతల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఉదయం 6 గంటల ప్రారంభించారు. ఇది మంచి ప్రభుత్వం అంటూ, మా ఇంటి పెద్ద కొడుకు నారా చంద్రబాబునాయుడు ,రెండవ కొడుకు పల్లా శ్రీనివాసరావు అని, దేవుడు ఆశీస్సులతో మమ్మల్నిఈ రకంగా ఆదుకుంటునందుకు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు . కూటమి ప్రభుత్వం ఎప్పుడు మాకు అండగా భరోసాగా ఉండాలంటూ, అవ్వ తాతల ఆకాంక్షించారు . సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం సీనియర్ నాయకుడు గోమాడ వాసు, పార్టీ కార్యకర్తలు,నాయకులు ,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైను సన్మానించిన బిజెపి నేతలు



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్1:**కొయ్యురు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె.వి.నాగర్జునను మంగళవారం మండల బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ– పోలీస్ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ ఎంతో మంచి కార్యక్రమమని, ఆ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. దీనికి ఎస్సై స్పందిస్తూ ప్రజల సహకారంతోనే సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ వీలవుతుందని అభిప్రాయపడినట్టు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేమలచంద్రరావు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేడిబోయిన చక్రరావు (చిన్న), లగిజ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కండ్రంగివలస, పెద్దపేటలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం





- రైతులు లాభదాయకమైన పంటల సాగుపై అవగహన కలిగి ఉండాలి
- మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసబాబు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 01.**"పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా రైతులకు లాభదాయకమైన పంటల సాగుపై మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ బాబు అవగాహన కల్పించారు. మండలంలో గల బాబుసాల పంచాయితీ కండ్రంగివలస గ్రామం, దారెల పంచాయతీ పెద్దపేట గ్రామాలలో "పొలం పిలుస్తోంది"కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. లాభదాయకమైన పంటల సాగు పై రైతులు అవగాహన కలిగి ఉండాలని, మేలు రకమైన పంటలు సాగుచేసి రైతులు అధిక లాభాలు పొందాలన్నారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారిని శరణ్య మాట్లాడుతూ.. ఉద్యాన పంటలు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం రైతులకు అందిస్తున్నా సబ్సిడీపై వివరించారు. కాఫీ, మిరియాల తోటల పెంపకంపై, వాటి ద్వారా వచ్చే లాభాలను వివరించారు. తదనంతరం పశు వైద్యాధికారిని సౌజన్య దేవి మాట్లాడుతూ.. మూగ జీవాలను వ్యాధుల బారిన పడకుండా వాటిని కాపాడుకునే వ్యాక్సినేషన్ ను గూర్చి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దారెల సర్పంచ్ పాండురంగస్వామి, బాబుసాల సర్పంచ్ మఠం బంగారమ్మ, నాంది ఫౌండేషన్ విలేజ్ కోఆర్డినేటర్ పురుషోత్తం, ప్రకృతి వ్యవసాయ సహాయకులు అనిత, కాఫీ లైజన్ వర్కర్ ఉగందర్, గ్రామ ఉద్యాన సహాయకులు చంద్రుబాబు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# "పౌష్టికసమతుల్య" ఆహారంపై "అవగాహనే" ప్రధానం

- పలువురికి సిబ్బందికి ప్రశంసా పత్రాలు...
- పోషణవేడుకల ముగింపులో ఐసిడిఎస్ ఆర్జెడి చిన్మయిదేవి





**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్1 :** పౌష్టిక,సమతుల్య ఆహారం పట్ల గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించడమే ప్రధానమని ఐసిడిఎస్ ఆర్జెడి చిన్మయిదేవి అన్నారు. కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు సెక్టార్లలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన పోషణ వేడుకలు, మంగళవారం ప్రాజెక్టు స్థాయిలో ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్జెడి చిన్మయిదేవి మాట్లాడుతూ ... ఐసిడిఎస్ ప్రాజెక్టు అంటేనే, సేవా భావంతో కూడుకున్నదని, హెల్పర్ నుంచి అధికారివరకు ఏదో డ్యూటీ గా కాకుండా సేవా భావంతో పనిచేస్తే, సంస్థ నుంచి అందిస్తున్న సేవలు అర్హులందరికీ సక్రమంగా అందుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమము లో పోషణ, సమతుల్య ఆహారం గురించి గర్భిణీ స్త్రీలకు, అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోషణగూర్చి ప్రదర్శన నిర్వహించారు.12 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఒక పాపకు అన్న ప్రాసన చేసారు. అలాగే ఈ సందర్భంగా పోషణస్టాల్ ఏర్పాటు చేసారు. అంతేగాక 2సంవత్సరాలుగా ప్రాజెక్ట్ లో రిపోర్ట్ విషయంలో, ప్రోగ్రామ్స్ విషయంలో,ఇతర కార్యాలయ పనుల్లో ఒక టీంగా ఉంటూ, ఐసీడీఎస్ కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్ళేలా కృషి చేసిన, చేస్తున్న 21 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్ లకు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, మినిస్ట్రియల్ సిబ్బందికి, అటెండర్ అక్కయ్యకు ఉత్తమ పనితీరు ప్రశంసాపత్రాలను ఆర్జెడి చిన్మయిదేవి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, సిడిపిఓ విజయ కుమారి, సూపర్వైజర్లు కనక మహాలక్ష్మి, సునీత, కొండమ్మ, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది అక్కయ్య తదితరులు హాజరయ్యారు.

# వైసీపీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేదు...







- ప్రజలకు సేవ చేయాలను ఉద్దేశంతో టిడిపిలో చేరాము
- వైసిపి నుండి టిడిపిలో చేరిన వైస్ ఎంపీపీ ఎంపీటీసీ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్01:** ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో పాడేరు అసెంబ్లీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగిందని ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన వైస్ ఎంపీపీ, సప్పగడ్డ ఆనంద్, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, జోరంగి సరస్వతి, మాడి రామన్న,కిల్లో ఉల్లాష్,నాడేల జ్ఞాన దీపిక ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా స్థానిక వైసిపి నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని,కష్టపడి పని చేసిన నాయకులకు కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వటం లేదని స్థానిక నాయకత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా మనస్థాపం చెంది ఓటు వేసి గెలిపించిన ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వివరించారు.స్థానిక ఎంపీపీ, ఇతర వైసిపి నాయకులు కొన్ని పంచాయితీలపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని,గత ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించిన దాఖలాలు లేవని దీంతో పంచాయతీల అభివృద్ధి సాధ్యం కాలేదని, అలాగే మండల పరిషత్తు నిధులు వారికి నచ్చిన వారికే కేటాయించుకునేవారని అన్నారు. ఎన్డీఏ కూటమి ఏర్పడి వంద రోజులలోనే పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి పెట్టిందని, నియోజకవర్గం ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.గిడ్డి ఈశ్వరి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అటువంటి ఆమెపై లేనిపోని బురదజల్లే వ్యాఖ్యలు చేయటం వైసిపి నాయకులకు తగదని అన్నారు.

# పంచాయతీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి :-

జనసేన మండల అధ్యక్షుడు బుజ్జిబాబు



**చింతపల్లి అక్టోబర్ 1 పెన్ పవర్ :-** మండలంలోని ఆయా పంచాయతీలలో నెలకొన్న సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు అన్నారు. మండలంలోని చౌడుపల్లి పంచాయతీ చవటపాడు గ్రామం, చింతపల్లి పంచాయతీలోని పెద్ద పైపు వీధులను ఆయా గ్రామస్తుల పిలుపుమేరకు స్థానిక మండల నాయకులు, అరకు పార్లమెంట్ ఎగిజుక్యూట్ కమిటీ మెంబర్ గొర్లె వీర వెంకట్ లతో కలిసి మంగళవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులతో మాట్లాడి ఆ గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా తమ గ్రామాలకు నేటికీ గ్రామానికి కావలసిన త్రాగు నీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు లేవని, ప్రభుత్వాలు మారుతున్న గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికార, పాలకవర్గాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని తమ గోడు వెలబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బుజ్జి బాబు మాట్లాడుతూ పంచాయతీ, గ్రామస్థాయి సమస్యలను త్వరలో పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. పాడేరు మన్య ప్రాంతానికీ ఉన్న గిరిజన గ్రామాలు నేటికీ 76 ఏళ్లు గడిచిన కనీసం మౌలిక సదుపాయాలు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గిరిజన గ్రామాలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులను మంజూరు చేసి పంచాయతీలకు చెందిన గ్రామాలు అభివృద్ధి చేయడానికి ఇష్టం లేక మళ్ళీ పంచాయతీ నిధులను వెనక్కి తీసుకుని, పంచాయతీ సర్పంచులను భిక్షం అడిగించిన పరిస్థితులను చూశామని, ఈనాటి కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడానికి తప్పకుండా కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కిముడు క్రిష్ణ మూర్తి, మండల యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, మండల కోఆర్డినేటర్ వంతల రాజు బాబు, మఠం శ్రీనివాసరావు, కొర్ర కృష్ణ రావు, వంతల చిరంజీవి, మహేష్, పవన్, మురళి, తెలుగు దేశం పార్టీ ఆ గ్రామ కమిటీ అధ్యక్షుడు మర్రి మంగ్లు, లోకేష్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జీకే వీధి మండల కేంద్రంలో శ్రమదానం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్01:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయం పరిసర ప్రాంతాలలో,అలాగే ఎంపీపీ కార్యాలయం పరిసర ప్రాంతాలలో శ్రమదానం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రపరిచారు.తుప్పలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపి ఆర్ డి పాపారావు, ఏవో ఇమ్మానియేల్, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో అప్పలరాజు,వెలుగు ఏపిఎం ఈశ్వరరావు,సెక్రటరీలు బాబుజి, సూరి పడాల్, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయం సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భీంపోలు లో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం.

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎ డి ఎ -వి మోహనరావు.
- లాభసాటి వ్యవసాయానికి ఇది నాంది.
- అవకాశాలు అన్నింటిని అందిపుచ్చుకొని రైతులు వ్యవసాయాన్ని పండగలా చేసుకోవాలి.




**అనంతగిరి, పెన్ పవర్ అక్టోబర్ 01 :** మండలంలోని భీంపోలు,సరియపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయం అధికారి కె. ఉమా మహేశ్వరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకువాలీ ఎ డి ఎ వి. మోహనరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ఉద్దేశంతో ఎన్డీఏ ప్రభుత్వం "పొలం పిలుస్తుంది"కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు."పొలం పిలుస్తుంది"కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు రైతులకు వ్యవసాయ మేలుకువలు నేర్పించి పంట దిగుబడిని పెంచేందుకు సహకరిస్తారన్నారు. లాభసాటి వ్యవసాయానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం నాందిపలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంది వచ్చిన అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని రైతులు వ్యవసాయాన్నిలాభసాటి గా మలచుకొని ప్రతీ రైతు అభివృద్ధి పదంలో ముందుకు సాగాలని వ్యవసాయ అధికారిణి కోరారు. కార్యక్రమంలో పశువైద్య అధికారి గణేష్,సర్పంచ్ జన్ని బీమలమ్మ, ఎంపీటీసీ అశోక్,వెటర్నరీ అసిస్టెంట్ సాయి, వైస్ సర్పంచ్ అప్పలకొండ సచివాలయం సిబ్బంది రైతులు పాల్గున్నారు.

# 1/70 చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవ్




**అరకులోయ పెన్ పవర్1:**గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ అధికారులకు హెచ్చరించిన అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ,ఈరోజు అరకులోయ మండలం పద్మపురం మేజర్ పంచాయితీలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పంచాయితీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఆరా తీశారు. ఎవ్వరైనా గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాన్ని అధికారుల, ప్రజా ప్రతినిధులు చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే పంచాయితీ పరిధిలో 2సం, నుంచి ఇప్పటి వరకు జరిగిన భావన నిర్మాణాల వివరాలు రెండు రోజుల్లో అందించాలని, గిరిజన నేతరులు నిర్మాణాలు జరిగి ఉంటే కూల్చివేయిస్తమని అన్నారు. అనంతరం అటెండెన్స్ రిజిష్టర్, లివ్ రిజిష్టర్ డేట సరిగా లేకపోవటంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఉద్యోగం బాధ్యతగా చెయ్యాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులో హాజరై ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.ఈ కార్యక్రమంలోదపద్మపురం పంచాయితీ సర్పంచ్ పెట్టేలీ ,మండల అధికారులు ఎం ఆర్ ఓ, పద్మపురం పంచాయితీ అధికారులు పాల్గొన్నారు

## శ్రీ దుర్గా దేవి నవరాత్రుల గోడపత్రిక ఆవిష్కరణ.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైసీపీ సెంట్రల్ కమిటీ సభ్యులు పైల శ్రీనివాసరావు.



**పరవాడ ( పెన్ పవర్) అక్టోబర్ 1:** గ్రామంలో బొంకుల దిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో దుర్గాదేవి గోడపత్రికను రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ నవరాత్రుల మహోత్సవ సందర్భంగా బొంకులదిబ్బ దుర్గాదేవి మండపం వద్ద తొమ్మిది రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు .3 వ తేదీన వెంకటరమణ మూర్తి పాట, 4 వ తేదీన బుర్ర కథ, ,5 వ తేదిన లక్ష దీపారాధన, 6వ తేదీన చిన్న పిల్లల ఆటల పోటీలు, 7 వ తేదీన ఉట్టిపోటీలు, 8 వ తేదీన ముగ్గులు పోటీలు, 9 వ తేదీన సరస్వతి పూజ, 10 వ తేదీన భారీ అన్న సమారాధన, 11 వ తేదీన అమ్మవారి సారె ఊరేగింపు, 12 వ గ్రామ పురవీధుల్లో అమ్మవారి అనుపు మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమములో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వార్డు మెంబెర్లు పైల వెంకట్రావు,పైల అప్పలనాయుడు సత్యవేణి, పైల హరీష్, వై.సి.పి నాయకులు వర్రీ హరి, పైల ప్రసాద్, పైల చిన్న,బొంకులదిబ్బ యూత్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల ఉద్యోగుల నిరసన




**పరవాడ(పెన్ పవర్) అక్టోబర్ 1 :** ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త మద్యం పాలసీ విధానం ద్వారా తమ ఉద్యోగాలు పోగొట్టుకుంటున్నామని వాపోయారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాల షట్టర్లు డౌన్ చేసి నిరసన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అహర్నిశలు పనిచేసి ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆదాయాన్ని తీసుకొచ్చామన్నారు. అలాంటి తమను ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా తొలగిస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు. ఉద్యోగాల నుంచి తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వాపోయారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు వెంటనే స్పందించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొన్నాడ రవి, యాసవరపు నాయుడు,
లాలం ముత్యాలనాయుడు, ఆదిరెడ్డి సత్యారావు, వర్రి నరిసింహమూర్తి, జగన్నాధం, స్వామి, వడిశల అనోజ్, పైల లక్ష్మణరావు, పైల నరేష్, గంగునాయుడు, గేదెల నాగేశ్ మరియు సూపర్వైజర్స్ సేల్స్మెన్లు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనకాపల్లి జిల్లా టిడిపి పార్టీ కార్యదర్శి మరిడియ్య....



**నాతవరం పెన్ పవర్ (అక్టోబర్ 01):** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నామని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ సెక్రెటరీ కొంద్రు మరిడియ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలో గల గునుపూడి గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీలో మరిడియ్య స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మరిడియ్య మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతినెల ఒకటవ తేదీన,వితంతువులు, వికలాంగులు,వృద్ధులకు పెన్షన్ అందజేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని ఆయన అన్నారు.

## చింతపల్లి మండల కేంద్రంలో శ్రమదానం



**చింతపల్లి అక్టోబర్ 1 పెన్ పవర్ :-** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, దురియా పుష్పలత, ఆశాజ్యోతి ఎంపీడీవో, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్, పరిసర ప్రాంతాలలో శ్రమదానం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రపరిచారు.తుప్పలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాసరావు, చింతపల్లి ఎంపీటీసీ లు ధనలక్ష్మి పద్మ, జయలక్ష్మి, గ్రామంలో యువకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన సిఐ మల్లికార్జునరావు.





**పరవాడ (పెన్ పవర్) అక్టోబర్ 1:** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం పరవాడ సిఐ మల్లికార్జునరావు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

కాలేజీ విద్యార్థులు కాలేజీ కు వెళ్ళునప్పుడు వచ్చినప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్ లేకుండా వాహనములను నడపకూడదని, వాహనములను నడిపేటప్పుడు వాహనమునకు సంబందించిన అన్నీ రికార్డులు (లైసెన్స్) విధిగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వలన, మైనర్ డ్రైవింగ్ వలన కలిగే ప్రమాదాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవి నారాయణ, అధ్యాపకులు శ్రీధర్, లక్ష్మి, కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్రెటరీ డిడిఓకు ఘన సన్మానం.




**అరకులోయ పెన్ పవర్ 1:**అరకులోయ మండలంలోని లోతేరు గ్రామపంచాయితీలో సుధీర్ఘ కాలంగా ప్రజలకు సేవలందించిన పంచాయితీ కార్యదర్శి గోపీనాథ్ డిడిఓ పంచాయతీ సెక్రటరీ గురుమూర్తికి మంగళవారం ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో లోతేరు పంచాయితీ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యురాలు సమార్ధి రాములమ్మ, నోబో దంపతులు,ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలంగా ప్రజలకు చేసిన సేవను గుర్తూ చేస్తూ, ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లోతేరు పంచాయితీ వార్డు సభ్యులు, త్రినాధ్,లోతేరు పంచాయితీ మాజీ వార్డు సభ్యులు,మోహన్,సచివాలయం సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కిరణ్ ఆధ్వర్యంలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం

కార్యాలయ ప్రాంగణంలో తమ సిబ్బందితో పరిసరాలు శుభ్రపరచిన ఎంపీడీవో.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 01.**"స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా మండల ఎంపీడీవో కార్యాలయ పరిసరాలను ఎంపీడీవో కే కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రమాధానంతో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమం ద్వారా ఎంపీడీవో తమ సిబ్బందితో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా మండలంలో గల ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గృహాల చుట్టూ ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతులుగా ఉండొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గోపి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్లో కేబుల్ పనులు చేసిన చోట వెంటనే చదును చేయాలి



● మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో రోడ్డు పక్కన జరుగుతున్న కేబుల్ పనుల వలన ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా కేబుల్ వేసిన వెంటనే రోడ్డును చదును చేయాలని, దీనిపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అసలే వర్షాకాలం,ఘాట్ రోడ్డు,అధిక వర్షాలు, అలాగే జిల్లా కేంద్రం కావడంతో వాహనాల రద్దీకి ప్రత్యామ్యాయం లేదు. అత్యవసరమైతే ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితులు వస్తున్నాయని అందుకు సంబంధిత అధికారులు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కోరారు.

## నాతవరం లో ఘనంగా నల్లగొండమ్మ తల్లి జాతర మహోత్సవం......




**నాతవరం పెన్ పవర్(అక్టోబర్ 01):** మండల కేంద్రమైన నాతవరంలో శ్రీశ్రీశ్రీ నల్లగొండమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ పోలిరెడ్డి చిన్నరాజు ఆధ్వర్యంలో వేకువ జాము నుండే అమ్మవారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పసుపు,కుంకుమ,చీర సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి ఆలయ కమిటీ చైర్మన్ పోలిరెడ్డి చిన్నరాజు ఇంటి వద్ద నుండి మందు గుండు సామాగ్రితో, శక్తి వేషాలతో,శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వేషధారణతో డప్పులు చిటికెన భజనలు,కోలాటాల నడుమ అమ్మవారి జాతరను ఆలయం వరకు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు, గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతపల్లిలో పౌష్టికాహారం మాసోత్సవాల్లో :-

జి.చిన్మయిదేవి గారు, రీజనల్ జాయింట్ డైరెక్టర్,




**చింతపల్లి అక్టోబర్ 1 పెన్ పవర్ :-**

ఐసిడిఎస్ ప్రాజెక్టు చింతపల్లి, పరిధిలో, మంగళవారం రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయపు సమావేశ మందిరంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలని, ఖర్చు తక్కువ కలిగిన పౌష్టికాహారం తీసుకోవడం, ఎంత ఉపయోగమో తెలియజేసి గర్భవతులకు సీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాజెక్ట్ పరిధి లోని లబ్ధిదారులు,అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యి పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలుసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా జీ. చిన్మయిదేవి గారు, రీజనల్ జాయింట్ డైరెక్టర్,

మండల తాసిల్దార్, ఎంపీడీవో,వైస్ ఎంపీపీ గోపీనాయక్ శ్యామల,

గ్రామ సర్పంచ్ పుష్పలత, చింతపల్లి ఎంపీటీసీలు 1,2 ధనలక్ష్మి పద్మ, జయలక్ష్మి సిడిపిఓ జివి రమణ ఏ సి డి పి ఓ ఎం రామలక్ష్మి సెక్టార్ పర్యవేక్షకులు గ్రామ పెద్దలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# 17 మంది మిలిషియా సభ్యులు స్వచ్ఛందంగా లొంగుబాటు





**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/ పెదబయలు,గూడెం కొత్తవీధి, పెన్ పవర్,అక్టోబర్01:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో నిషేదిత సిపిఐ (మావోయిస్ట్) పార్టీ పెదబయలు ఏరియా కమిటీకు చెందిన 17 మంది మిలీషియా సభ్యులు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దార్, ఐపిఎస్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె . ధీరజ్, ఐపిఎస్ మరియు పి.ఛారియన్ రాజు, అసిస్టెంట్ కమాండెంట్, ఏ /198 బెటాలియన్ సిఆర్ పిఫ్, పెదబయలు వారి ఎదుట జన జీవన స్రవంతిలో కలవడానికి స్వచ్ఛందంగా లొంగిపోయారు.

గిన్నెలకోట, లండులు మరియు ఇంజరి ప్రాంతాల్లో అనేక నేరాలకు పాల్పడిన ఈ మిలీషియ సభ్యులు,మావోయిస్టు ఉద్యమం యొక్క కాలం చెల్లిన భావజాలం నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీసువారు చేపట్టిన స్ఫూర్తి ప్రేరణ, నిర్మాణ్ వంటి కార్యక్రమాల ద్వారా అనేక మంది యువత ఉద్యోగ ఉపాది అవకాశాలు పొందారు. స్ఫూర్తి కార్యక్రమం క్రింద 600 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా 48 మందిని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైనారు. ప్రేరణ కార్యక్రమం క్రింద 1150 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 220 మంది సభ్యులను టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగినది. సాంకేతిక నేపథ్యం ఉన్న 104 మంది గిరిజన విద్యార్థులను విజ్ఞాన యాత్ర కోసం ఏఎమ్ టి జెడ్ పారిశ్రామిక ప్రాంతానికి తీసుకు వెళ్ళి వారికి వైద్య పరికరాలు తయారీ మరియు ఆ పరిశ్రమలలో ఉపాది అవకాశాలను తెలియజేయడం జరిగినది. అదేవిధంగా పోలీసువారు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు మొదలైన కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పోలీసు వారి ముందు స్వచ్ఛంగా లొంగిపోయారు. ముఖ్యంగా, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన 23 మంది సీపీఐ (మావోయిస్ట్) పార్టీ సభ్యులకు రూ.23 లక్షలు మంజూరు చేసింది. వారికి ఒక్కొక్కరికి రూ.1 లక్ష విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగినది. ఇది ఈ మిలీషియ సభ్యులను లొంగిపోవడానికి ప్రేరేపించింది. పెదబయలు మండలం కోర్ ఏరియాతో సహా జియో, ఎయిర్టెల్ మరియు బిఎస్ఎన్ఎల్తో సహా దాదాపు 100 సెల్ టవర్లను ఏర్పాటు చేయడం జరిగినది. జిల్లాలో రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు మారుమూల ప్రాంతాలకు అంటే గిన్నెలకోట, ఇంజరి, జామిగూడ ప్రాంతాలకు రోడ్లు పూర్తయ్యాయి మరియు జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాంతాలకు మరిన్ని రోడ్లు వేయబడుతున్నాయి. ప్రస్తుత రహదారి నెట్వర్క్ కారణంగా, ప్రజలు అన్ని ముఖ్యమైన ప్రదేశాలకు అంటే, మండల ప్రధాన కార్యాలయాలు, ఆసుపత్రులు, సంతలు, పాఠశాలలు, కళాశాలలు మొదలైన వాటికి ప్రభుత్వ మరియు ప్రైవేట్ వాహనాల ద్వారా సులభంగా రవాణా చేయగలుగుతున్నారు. అదనంగా, ప్రభుత్వ నిర్మాణాత్మక సరెండర్ విధానం మరియు అభివృద్ధి పథకాలు వారిని జన జీవన స్రవంతిలో తిరిగి చేరేలా ప్రోత్సహించాయి. ఈ సందర్భముగా ఈ సమావేశంలో ఎస్పీ అమిత బర్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని అదే విధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పథంలో నడిచే విధంగా తోడ్పడాలని మావోయిస్టులకు పిలుపినిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మావోయిస్టు పార్ట్ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్ఛందంగా గాని, బంధుమిత్రుల ద్వారా గాని, తమ దగ్గర లోని పోలీసు స్టేషన్ లో గాని, లేదా జిల్లా పోలీసు ఉన్నత అధికారులును గాని సంప్రదించగలరు అని తెలియజేశారు.

# ఆర్.సి.ఆర్.ఎస్ ఆర్వి నగర్ లో ఘనంగా అంతర్జాతీయ కాఫీ దినోత్సవం..






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 1**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని ఆర్ వి నగర్ గ్రామంలో ఉన్న కేంద్ర కాఫీ బోర్డు ఆర్ సి ఆర్ ఎస్ లో అంతర్జాతీయ కాఫీ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

అంతర్జాతీయ కాఫీ డే సందర్భంగా అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలో పండే కాఫీ పంటకు విశేషమైన ప్రాముఖ్యత ప్రాచుర్యం వచ్చిందని గిరి రైతుల పండించే కాఫీ పంటకు నేడు అంతర్జాతీయ మార్కెట్లో మంచి ధర కలుగుతుందని కాఫీ బోర్డు అధికార బృందం వెల్లడించింది. ఈ మేరకు గూడెం కొత్తవీధి మండలంలోని వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ కళాశాలల ప్రిన్సిపాల్ వివిధ ప్రభుత్వ అధికారులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు ఈ అంతర్జాతీయ కాఫీ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ వి నగర్ కేంద్ర కాఫీ బోర్డు ఆఫీస్ ఇంచార్జ్ అగ్రనామిస్ట్ డాక్టర్ రాజ భూపతి,డి.సునీల్ బాబు సైన్టిస్ట్ ఆర్ నాగేష్ ష్ జె ఎల్ వో శ్రీనివాసరావు,ఎఇఓ కాఫీ బోర్డ్ స్టాఫ్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఏపీ టి డబ్ల్యూ ఆర్ స్కూల్ హెచ్ఎం పల్లవి ప్రిన్సిపల్స్ దేరాలు శాంతి సాధన ప్రిన్సిపల్ భాగ్యమేరి డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్స్ ప్రారంభం

- పర్చువల్ గా ప్రారంభించ నున్న ప్రధాని
- ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ వెల్లడి




**చింతపల్లి అక్టోబరు 1 పెన్ పవర్ :** రూ.40 కోట్ల వ్యయంతో ఆధునిక వసతులతో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలను భారత ప్రధాన మంత్రి ప్రారంభిస్తారని ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మధ్యాహ్నం 2:30 ని. చింతపల్లి,నిర్మించిన ఇ. ఎం. ఆర్. ఎస్ పాఠశాలలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జార?ండ్ నుండి వర్చువల్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదే విధంగా మరో రూ.40 కోట్లతో నిర్మించనున్న అనంతగిరి, హుకుంపేట మండలాల ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలను శంకు స్థాపనలు చేస్తారని అన్నారు

# సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత



- విశాఖ నగర జనసేన అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్
- దొండపర్తి రామాలయం లో ఓం నమో నారాయణాయ కార్యక్రమం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 01:**
జనసేన పార్టీ అధినేత ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారి దీక్షకు మద్దతుగా మంగళవారం దొండపర్తి రామాలయంలో ఓం నమో నారాయనయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులు ఓం నమో నారాయణాయ మంత్రం జపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ స్వామి వారి కి జరిగిన అపచారం క్షమించాలని ప్రార్థించారు. ప్రకృతి వైపరీత్యాల , ఎటువంటి చెడు సంఘటనలు జరగకుండా చూడాలని ఆకాంక్షించారు. గౌరవ పెద్దలు పవన్ కళ్యాణ్ గారు తిరుమల లో స్వామి వారిని కాలినడక మార్గం ద్వారా చేరుకోవడం శుభ పరిణామం అని అన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్న పవన్ కళ్యాణ్ గారు అందరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో జానసేన పార్టీ శ్రేణులు, టీడీపీ, బిజెపి నాయకులు, భక్తులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక సమస్యను పరిష్కరించి, సంక్షేమ పథకాలను పునర్దించాలి......

సిపిఎం. జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు ....



**నాతవరం పెన్ పవర్ (అక్టోబర్ 01)** : ఇసుక సమస్యను తీర్చి సంక్షేమ పథకాలను పునరుద్దించాలని సిపిఎం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు పేర్కొన్నారు.మంగళవారం నాతవరం భవన నిర్మాణ కార్మికల సమావేశం లో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికలకు సంక్షేమ పథకాలను పునర్దించి అమలు చేస్తానని కూటమి ఇచ్చిన హమి అమలు చేయూలి.గత ప్రభుత్వం ఇచ్చిన మెమో 1214 రద్దు చేయూలి,భవన నిర్మాణ కార్మికల సంక్షేమ సెస్సు వసూలు చేయాలు చేసి కార్మికల సంక్షేమానికి కర్చు చేయాలని డిమాండ్ చేసారు. అలాగే రాష్ట్రంలో త్రీవరమైన ఇసుక కొరత ఉంది,దినితో కార్మికలకు పనులు లేక మూడు నెలలగా ఇబ్బందుల పడుతున్నారు. కావున ఇసుక కొరత పరిష్కరంకు తగు చర్యలు తీసువాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయుకులు రామకృష్ణ,సంఘం ప్రెసిడెంట్ ఎ మల్లియ్య,పి సత్తిబాబు,ఎన్ శ్రీను,కొటి,తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ప్రారంభం నేడు





- వర్చువల్ గా ప్రారంభించనున్న ప్రధాని
- ఐటీడీఏ పీవో వి.అభిషేక్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,చింతపల్లి /పెన్ పవర్, అక్టోబర్ 1**: అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 40 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను భారత ప్రధానమంత్రి వర్చువల్ విధానంలో మంగళవారం ప్రారంభిస్తారని పాడేరు ఐటీడీఏ పీవో వి అభిషేక్ ఒక ప్రకటనలో వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు చింతపల్లిలో నిర్మించిన ఈఎంఆర్ఎస్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జార?ండ్ నుండి వర్చువల్ గా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదే విధంగా మరో 40 కోట్లతో నిర్మించనున్న అనంతగిరి హుకుంపేట మండలాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి అండర్ 19స్కూల్ గేమ్స్

బాస్కెట్ బాల్ కు ఎంపికైన విశాఖ విద్యార్థినిలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ అక్టోబర్ 01:**విశాఖ జ్ఞానాపురం, సెయింట్ జోసెఫ్ ఉమెన్ జూనియర్ కాలేజీ విద్యార్థినిలు పి.శ్రీప్రద, డి.గమని లు భీమిలి లో జరిగిన ఎంపిక శిబిరంలో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 బాస్కెట్ బాల్ టీమ్ కు ఎంపికయ్యారు.

రాష్ట్ర స్థాయిలో స్కూల్స్ గేమ్స్ కు ఇద్దరు సెయింట్ జోసెఫ్ కాలేజీ విద్యార్థినిలు ఎంపిక కావడం విశేషం.

ఎంపికైన విద్యార్థినిలను ప్రిన్సిపాల్ సిస్టర్ డాక్టర్. షైజి తన కార్యాలయంలో అభినందించారు.

ఒలంపిక్ క్రీడా ఏడాది కావడం తో కళాశాలలో క్రీడలపట్ల మరింత దృష్టి పెట్టి మెరుగైన శిక్షణ,మరియు సౌకర్యాలు కలిపించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా బృందానికి సారథ్యం వహించిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ యల్ ప్రవీణ్ కుమార్ ను ప్రిన్సిపాల్ అభినందించారు..

# లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 1** : పశ్చిమ నియోజకవర్గం, పలు వార్డుల్లో ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల ఒకటో తారీఖున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం చకచకా సాగుతోంది. సచివాలయ సిబ్బంది తెల్లవారుజాము నుంచే వేగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారు. పింఛన్లకు అర్హులైన ప్రతి లబ్ధిదారికి ఎమ్మెల్యే గణబాబు దగ్గరుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు పలువురు పాల్గొన్నారు.

# అర్ధ రాత్రి రోడ్లపైకి తిరిగితే పోలీస్ కేసు తప్పదు

- రాత్రి 11 దాటి రోడ్డులో తిరిగితే బైక్ దొంగలుగా, గంజాయి పైలెట్లుగా పరిగణిస్తాం.
- ముంచంగిపుట్టు ఎస్ఐ కే రవీంద్ర.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 01.**అర్ధరాత్రి రోడ్ల మీద అనవసరంగా తిరిగితే బైక్ దొంగలుగా, గంజాయి పైలెట్లుగా పరిగణించి కేసు నమోదు చేస్తామని ముంచంగిపుట్టు మండల ఎస్సై కే రవీంద్ర అన్నారు. మంగళవారం పాత్రికేయులకు ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అత్యవసర సేవలు తప్ప రాత్రి 11 గంటల తర్వాత ఎవరైనా రోడ్ల పై తిరిగితే కఠిన చర్యలు తప్పవని, గత కొద్ది రోజులుగా మండలంలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. అర్ధరాత్రి అనవసరంగా రోడ్లపైకి తిరిగినట్లయితే వారిపై బైక్ దొంగతనాలు, గంజాయి పైలెట్లుగా వెళ్లేవారుగా పరిగణించి పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి వారిపై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి పోలీసు వారిని సహకరించాలని ఆయన కోరారు.

## భీమిలిలో 94 శాతానికి పైగా పెన్షన్ల పంపిణీ



**భీమిలి, పెన్ పవర్, అక్టోబర్ 01 :**భీమిలి నియోజకవర్గంలో మంగళవారం 94 శాతానికి పైగా ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ జరిగింది. భీమిలి అర్బన్, భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల్లోను, జీ.వీ.ఎం.సీ వార్డు ల్లోనూ ఇంటింటికీ వెళ్లి పెన్షనర్లకు స్థానిక నాయ కులు, సచివాలయ సిబ్బంది పెన్షన్లు అందిం చినట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయ వర్గాలు తెలియజేశాయి. మొత్తం 1,49,090 మంది లబ్ధిదారులకు రూ.64 కోట్లు అందించారు.

## ముంచంగిపుట్టు మండలంలో 90 శాతం పింఛన్ల పంపిణీ

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె కిరణ్ కుమార్.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 01.**ముంచంగిపుట్టు మండలంలో గల 23 పంచాయతీలలో గ్రామ సచివాలయం సిబ్బంది ద్వారా సామాజిక పింఛను దారులకు 90శాతం పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీఓ కె కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం పాత్రికేయులకు ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అర్హులైన లబ్ధిదారులకు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి అందించమన్నారు. సాంకేతిక సమస్య ఏర్పడినప్పటికి తమ సిబ్బంది 90 శాతం పెన్షన్ పంపిణీ కార్యక్రమం పూర్తి చేశారని, మిగిలిన పెన్షన్ లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణలు సామాజిక భవనం కోసం..

**పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుకు వినతి పత్రం**



**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబరు :** నాయి బ్రాహ్మణుల సామాజిక భవనం కోసం విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పివిజిఆర్ నాయుడు (గణబాబు)కి విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నరవ పైడిరాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆరిపాక పెంటరావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చల్లపల్లి అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపు చంటి మరియు మల్కాపురం ఏడు వార్డులు నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం మల్కాపురం అధ్యక్షులు కిజంగి శ్రీనివాసరావు, పైడాడ శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, టెలిగ్రాఫ్ రాజు, పేకెట్ కుమారు, శేషు, మడుతురు రమణ, చిన్నాజీ, అలుగోలు ఆధ్వర్యంలో సుమారు 60 మంది సంఘ సభ్యులు కలిసి, ఎమ్మెల్యేకి సామాజిక భవనం(కమ్యూనిటీ హాల్) కొరకు వినతిపత్రం ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతమంది వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, మీకు వీలైనంత త్వరగా సామాజిక భవనం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చినారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో సంఘ నాయకులు అత్యధికంగా పాల్గొన్నారు.

# మోడల్ విశాఖ ను తీర్చిదిద్దే బాధ్యత





- జీ.వీ.ఎం.సీ అధికారులు తీసుకోవాలి. - ఎంపీ భరత
- భవిష్యత్తు ను ఆలోచించి జీ.వీ.ఎం.సీ చర్యలు తీసుకోవాలి - ఎం.పీ భరత్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖ అక్టోబర్ 01:** జీ.వీ.ఎం.సీ ఇంజినీరింగ్, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ల అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎం.పీ. భరత్.2026 కల్లా డ్రైనేజీ నీరు సముద్రం లోకి వెళ్ళడం ఆగాలి.. అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను మరింత తీసుకునే విధంగా ప్రణాళికలు తీసుకోవాలి.మంగళవారం విశాఖపట్నం సర్క్యూట్ హౌస్ లో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్లు మరియు అధికారులతో ఎం.పీ భరత్ సమావేశమ య్యారు.గ్రేటర్ పరిధిలో త్రాగు నీటి సమస్య, వీధి లైట్ సమస్యలు మరియు ఇతర అంశాల గురించి చర్చించారు.వీధి లైట్ల సమస్య గురించి మాట్లాడుతూ, ఈ మధ్య వీధి లైట్ ల సమస్య మరింత ఎక్కువ అవుతుంది అని, అంతే కాకుండా 136 బ్లాక్ స్పాట్ల లో ఖచ్చితంగా లైట్లను త్వరితగతిన అమర్చాలి అని ఎంపీ శ్రీభరత్ అధికారులకు ఆదేశించారు.ఎక్కడ ఎక్కడ ఐతే వీధి లైట్లు సరిగ్గా పని చేయట్లేదో అందుకు తగిన కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు రాకుండా ఉండేలా మార్గాలను అన్వేషించాలి అని ఆయన సూచించారు.త్రాగు నీటి సమస్య పైన ఆయన మాట్లాడుతూ, త్రాగు నీరు ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలి అని ఆదేశించా రు.. త్రాగు నీరు కేవలం 30 నిముషాలు మాత్ర మే కొన్ని చోట్ల వస్తుంది అని ఆయన సమస్య ను వెల్లడించారు.. అందుకు అధికారులు స్పందించి అటువంటివి జరగకుండా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.అంతే కాకుండా త్రాగు నీరు 24 గంటలు వచ్చే విధంగా ప్రణాళికలు రచించాలి అని అందుకు కావాల్సి న వనరులను ఇప్పటినుండే సమీకరించుకోవా లి అని తెలిపారు. క్రీడా ప్రాంగణాలను మరింత అభివృద్ధి చేయాలి క్రీడా ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తూ, విశాఖ ను క్రీడాకారులకు అనువైన వాతావరణం కల్పించాలి అని అందుకు "ఖేలో ఇండియా" నుండి కావాల్సిన సహకారాన్ని కేంద్రం నుండి అందజేసేందుకు తాను కృషి చేస్తానని భరత్ అన్నారు.రిటైనింగ్ వాల్స్ కోసం కేంద్ర నుండి సహాయం కోరతాం - ఎం.పీ.భరత్%జ%భవిష్యత్తు లో కొండవాలు ప్రాంతాలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా రక్షణ గోడలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం కోరతామని శ్రీభరత్ ప్రకటించారు.. భవిష్యత్తు లో ఎటువంటి తుఫాన్లు, భారీ వానలు వచ్చినా కొండవాలు ప్రాంతాల్లో ఉండే ప్రజలకు ఎటువంటి నష్టం రాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అందుకు తగిన పూర్తి వివరాలను తనకు పంపించాలి అని ఆయన జీవీఎంసీ అధికారులను కోరారు.ఆక్రమణలకు త్రావు ఇవ్వకండి - టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎంపీ శ్రీభరత్ ఆదేశం!ఆక్రమణలకు త్రావు ఇవ్వకుండా అన్ని చర్యలు తీసుకోవాలి అని ఎంపీ శ్రీభరత్ అధికారులకు సూచించారు.. ఇప్పటికే గత 20 సంవత్సరాల్లో ఎన్నో గెడ్డలు ఆక్రమణ కు గురి అయ్యాయి అని అందువల్ల ఇప్పుడు ఎన్నో ఇబ్బందులకు ప్రజలు గురి అవుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.. ఇటువంటి గెద్ద ఆక్రమణలకు త్రావు ఇవ్వకుండా చూసుకోవాలి అని ఆయన టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉన్న జీవీఎంసీ బకాయిలను తిరిగి జీ.వీ.ఎం.సీ కు తిరిగి వచ్చేలా కృషి చేస్తాం గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన బకాయిలను తెచ్చే విధంగా కృషి చేస్తామని శ్రీభరత్ హామీ ఇచ్చారు.. ఆ నిధులు విశాఖపట్నం అభివృద్ధి కి ఖర్చు చేస్తే విశాఖ ప్రజలకు మరింత ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు..

2014-2019 లో డీడీ లు కట్టిన లబ్దిదారుల వివరాలు మళ్ళీ పొందుపర్చాలి ఎం.పీ భరత్

2014-2019 వరకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అధికారులు చేపట్టిన ఇంటింటి సువే లో భాగంగా సొంత ఇంటి కోసం దాదాపు లక్షా 20 వేల మంది సొంత ఇంటి కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా రిజిస్టర్ చేసుకు న్నారని, ఇప్పుడువా వివరాలు కనిపించడం లేదు అని ఎమ్మెల్యేలు ఆరోపించారు. అందుకు ఖచ్చితంగా ఆ వివరాలను త్వరగా పొందుప రిచి లబ్దిదారులకు ఇళ్లను త్వరగా మంజూరు చేయాలి అని శ్రీభరత్ అన్నారు.భద్రత మరియు స్వచ్ఛత మన ప్రధాన లక్ష్యం - ఎంపీ శ్రీభరత్‌లి

విశాఖ ను భద్రత పరంగా మరియు స్వచ్ఛత పరంగా మరిన్ని చర్యలు తీసుకోవాలి అని ఎంపీ శ్రీభరత్ కోరారు.ఫుడ్ కోర్ట్ లో ప్రస్తుతం ఉన్న సమస్యలు గురించి ఎంపీ.భరత్ ప్రస్తావించారు. ఫుడ్ కోర్ట్ కు సంబంధించి అన్ని చర్యలు సక్రమంగా తీసుకోవాలి అని, అవినీతి కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి అని ఈ సందర్భంగా శ్రీభరత్ జీవీఎంసీ అధికారులకు తెలియజేశారు.. జీ.వీ.ఎం.సీ వెబ్సైట్, చాట్ బాట్ కు సంబంధించి యువత నుండి సలహాలు సూచనలు స్వీకరించాలి అని ఆయన కోరారు. ఎప్పటికప్పుడు సరికొత్త విధానంలో వెబ్సైటు మరియు యాప్ లను డెవలప్ చేయాలి అని ఆయన కోరారు..

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస రావు, వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణు కుమార్ రాజు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు వేపడ చిరంజీవి రావు, దువ్వారపు రామారావు, టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు గండి బాబ్జీ,టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస రావు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జీవీఎంసి కమిషనర్ సంపత్ కుమార్, అడిషనల్ కమిషనర్లు, అధికారులు , ప్రోజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు

## పీఎం విశ్వకర్మ యువజన పథకాన్ని..

**నాయి బ్రాహ్మణులందరూ ఉపయోగించుకోండి నరవ పైడిరాజు**





**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబరు :** గ్రేటర్ విశాఖ, దక్షిణ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సేవా సంఘం వన్ టౌన్, టౌన్ కొత్తరోడ్, అల్లిపురం, డాబాగార్డెన్, పూర్ణ మార్కెట్ ఏరియాలో నాయి బ్రాహ్మణ సోదరులు ప్రధానమంత్రి విశ్వకర్మ లోన్స్ పై వన్ టౌన్ జోనల్ అధ్యక్షులు వీరేశపు త్రినాథ్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా జిల్లా అధ్యక్షులు నరవ పైడిరాజు మరియు సిటీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఆతవ సుబ్బారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు, రాష్ట్ర కార్యదర్శి కుదిరిల్ల వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరవ పైడిరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతి వృత్తుదారులను ఉద్దేశించి పీఎం విశ్వకర్మ లోన్స్ ని పెట్టడం జరిగినదని, ఈరోజు దక్షిణ నియోజకవర్గంలో సుమారు 400 మంది నాయి బ్రాహ్మణ అందరూ ఆన్లైన్ ద్వారా పీఎం విశ్వకర్మ లోన్స్ ని పెట్టుకున్నారన్నారు. ఆతవ సుబ్బారావు మాట్లాడుతూ సుమారు సిటీలో వెయ్యి మంది అప్లై చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని నిరుపేద నాయి బ్రాహ్మణులు అందరూ కూడా ఉపయోగించుకోవాలని, లోను సుమారుగా లక్ష రూపాయల వరకు వస్తుందని, ట్రైనింగ్ లో స్టైపండు మూడు రూపాయలు అలాగే సామాన్లకు మరో 15 వేల రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు. చల్లపల్లి అప్పలరాజు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో ఉన్న సుమారు 40 జోన్లు ప్రతి జోన్ లో ఆన్ లైన్ చేయబడుతుందని, ఈ యొక్క కార్యక్రమం అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంపాల చిన్న, ఉప్పుడి శ్రీనివాసరావు, ఉప్పుడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 1 :** శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం, దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# డాక్ యార్డ్ ను సందర్శించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 1 :** డాక్ యార్డ్ ఎంప్లాయిస్ ప్రత్యామ్నాయ మార్గం పరిష్కారం కోసం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పెథకం శెట్టి గణబాబు నేవెల్ డాక్ యార్డ్ ఏరియాలో సందర్శించారు. నేవల్ డాక్ యార్డ్ లో వేలాదిమంది ఉద్యోగస్తులు సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిడ్జి మీదగా రాకపోకలు సాగించేవారిని, ఇప్పుడు పునర్నిర్మానం జరుగుతున్న కారణంగా కాన్వెంట్ జంక్షన్ మరియు మేఘాద్రి పేట, అశోక పార్క్ నుంచి వచ్చే ఎంప్లాయిస్ షీలా నగర్ వెల్లి తిరిగి కృష్ణ గేటుకి రావడం వల్ల 13 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించడమే కాకుండా భారీ వాహనాల మధ్య ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగి, ఒక ఎంప్లాయి మరణించాడని, చాలామంది గాయపడుతున్నారని ఎమ్మెల్యే గణబాబుకి వివరించారు. అలాగే ప్రత్యామ్నాయ తాత్కాలిక పరిష్కారం ఎస్బిసి వద్ద మేఘాద్రి గేటు అలాగే విజయనగరం గేటు మీదగా నేవల్ ఎంప్లాయిస్ కి అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యేను వివిధ సంఘాలు, జాయింట్ ట్రేడ్ యూనియన్ కమిటీ సభ్యులు కోరారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# పోర్టు హాస్పిటల్ ను కాపాడుకుందాం




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖ ఉత్తరం అక్టోబర్ 1:** పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలని గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ వద్ద రిలే నిరాహారదీక్షలు ప్రారంభించన సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు, యూనియన్ గౌరవ అధ్యక్షులు వి యస్ పద్మనాభ రాజు.

పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ప్రస్తుతం 80 పడకలతో సమర్థవంతంగా పోర్టు %డ% డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్డి క్యాజువల్ కార్మికు లకు మరియు సిఐఎస్ఎఫ్ ఉద్యోగులు వారి వారి కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి 35వేల కుటుంబాలకు సేవలందిస్తు న్నది. అటువంటి మన పోర్టు హాస్పిటల్ ను పిపిపి పద్ధతిలో "మల్టీ డిసిప్లైనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్" గా 300 పడకలతో ప్రైవేటు వారికి ఇచ్చేయాలనే నిర్ణయం దుర్మార్గం. ఈ నిర్ణయా న్ని సిఐటియు నిర్ద్వందంగా వ్యతిరేకిస్తున్నది. ఇదే గనుక అమలయితే పోర్టు %డ% డాక్ కార్మికుల, ఉద్యోగుల కుటుంబాలు(సుమారు 35 వేల మంది) ఆరోగ్య భద్రతను ప్రైవేటు వారి చేతుల్లో పెట్టడమే అవుతుంది. ప్రైవేటు యాజమాన్యం దయాదాక్షిన్యాలపై ఆధార పడాల్సి వస్తుంది. పోర్టుల్లో పిపిపి/బిఓటి విధానాలు విఫలమయ్యాయి అని గతంలో స్వయంగా 'కాగ్' (కంప్ట్రోలర్ %డ% ఆడిటర్ జనరల్) మొట్టికాయలు వేసిన సంగతి విదితమే. ప్రైవేటు వాడి చేతుల్లోకి వెళితే తిరిగి పోర్టు చేతుల్లోకి వచ్చే అవకాశం లేదు. అప్పుడు వైద్యం వేలాదిమంది పోర్టు %డ% డాక్, పెన్షనర్ల, పూల్ మరియు కాజువల్ కుటుం బాలకు దూరమవుతుంది. మొదట్లో బ్రహ్మాండంగా ఉంటుందని భ్రమ పెడతారు. అనంతరం ఇది ఒప్పందంలో లేదు, అది ఒప్పందంలో లేదు, ధరల పెరిగాయి, ఇది వర్తించదు అది వర్తించదు, మీరు డబ్బులు చెల్లిస్తే గాని కుదరదని కరాఖండిగా చెబుతారు. మనపై అదనంగా మోయలేని భారం పడుతుంది. కరోనా మహమ్మారి కాలంలో ప్రయివేట్ ఆసుపత్రులు ఎంతలా దిగజారి ప్రజలను దోచుకున్నాయో మన కళ్ళ ముందు ఇంకా మెదలాడుతూనే ఉంది. ఇదే జరిగితే భవిష్యత్తులో ఉద్యోగులు వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడుతుంది. 90 ఏళ్ల విశాఖ పోర్టు చరిత్రలో ప్రత్యక్షంగా లేక పరోక్షంగా రాత్రనకా, పగలనకా చెమటోడ్చి పోర్టును ఈ ఉన్నత స్థితికి, అంతర్జాతీయ స్థాయికి తీసుకువచ్చిన ఉద్యోగ, కార్మిక, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు వైద్య ఖర్చులు తగ్గించాలన్న నెపంతో ప్రైవేట్ వారికి కట్టబెడ తామన్న దుర్మార్గపు ఆలోచన విరమించుకో వాలి. ఉద్యోగులు మరియు కార్మికులు పొందే వైద్యాన్ని లాభనష్టాలు బేరీజు వేయడం దుర్మార్గం. 'మెరుగైన వైద్యం అందించడం యాజమాన్యం బాధ్యత–పొందడం ఉద్యోగ, కార్మికుల హక్కు'. పోర్టుల హాస్పిటల్స్ విషయమై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఫెడరేషన్ల అభిప్రాయాలు తీసుకునే ముందుకు వెళ్తామని గతంలో హామీ ఇచ్చిన ఐపీఏ మాట తప్పింది. పోర్టులోనున్న కార్మిక సంఘాలన్నీ ఏకపక్షంగా పోర్టు హాస్పటల్ ను ప్రైవేటీకరించొద్దని స్పష్టంగా చెప్పాయి . ఏపీ హైకోర్టు కూడా హాస్పిటల్ విషయమై కార్మిక సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని చెప్పింది. కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ ప్రైవేటుకు ఇవ్వడానికి యాజమాన్యం మరియు ప్రభుత్వం ముందుకెళ్లడం చూస్తే ఎంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తోంది. పోర్టు ఈ సంవత్సరం 386కోట్లు లాభాలు వచ్చాయి, ఇ సంవత్సరం 171 కోట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు కడుతు న్నాది. వేల కోట్ల రూపాయలు రిజర్వ్ ఫండ్స్ ఉన్నాయి వాటి నుంచి పోర్టు హాస్పిటలను అభివృద్ధి చేయాలని సిఐటీయు డిమాండ్ చేస్తుంది. దీక్షలో యునైటెడ్ పోర్ట్ %డ% డాక్ లో ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి రామలింగేశ్వర రావు,వి డి ఎల్ బి %డ% డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జక్కన్న సత్యనారాయణ, వీర రాఘవులు , రిటైర్డ్ ఉద్యోగులు నాయకులు రామారావు గారు తదితరులు పాల్గొన్నారు.

## వి.జే.ఎఫ్. సభ్యత్వ కేసు అక్టోబర్ 23 కు వాయిదా

- గైర్హాజర్ అవుతున్న అడ్వకేట్ కమిషన్ ఫిర్యాదుదారులు..కమిటీ సభ్యులు.
- ఇంకా ఎంత కాలము కాలయాపనచేస్తారని ప్రధాన న్యాయమూర్తి అసంతృప్తి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖ అక్టోబర్ 01** వైజాగ్ జర్నలిస్టుల ఫోరంసభ్యుల సభ్యత్వమునకు సంబంధించిన కేసులో, అధికారులు తో కూడిన కమిటీ పై ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులు,,అలాగే సభ్యత్వ నమోదు కోసం ఏర్పాటు చేసిన ముగ్గురు కమిటీ సభ్యులు ఎప్పటి లాగానే గైర్హాజర య్యారు. దీంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆలపాటి గిరిధర్ కేసును ఉద్దేశించి మాట్లా డుతూ, ఇంతవరకు కమిటీ ఏమి నిర్ణయాలు తీసుకుందని ప్రశ్నించారు. దీంతో పూర్వ కార్యవ ర్గ కమిటీ న్యాయవాది రాంజీ మాట్లాడుతూ, కమిటీ ఏర్పడి ఇప్పటికి సుమారు, 8 నెలలకు పైగా గడిచిందని అయితే ఇంతవరకు ఎటువం టి నిర్ణయం తీసుకోలేదు అన్నారు. అంతేగాక అడ్వకేట్ కమిషనర్ గా నియమింపబడిన న్యాయవాది కూడా ఎప్పటికప్పుడు గైర్హాజరవు తున్నారే! తప్ప కేసు పై దృష్టి సారించడం లేదని తెలియజేశారు. దీంతో ఫిర్యాదుదారుల న్యాయ వాది వర్మ కేసుకు సంబంధించి మాట్లాడబో తుండగా న్యాయమూర్తి కలుగజేసుకొని సుమారు ఏడాది నుండి ఎలక్షన్ జరగకుండా ఉండడానికి కారకులైన వారికి సిగ్గు ఉండాలని, ఇంకెంతకాలం కాలయాపన చేస్తారని కమిటీ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో పూర్వ కార్యవర్గం కమిటీ న్యాయవాది రాంజీ మాట్లా డుతూ బైలా ప్రకారం నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా కమిటీ సభ్య త్వము కు సంబందించిన నిర్ణయాలు తీసుకోవ డమే గాక, బైలా నిబంధన లు పాటించలేదని తప్పుడు ఫిర్యాదులుతో వీ.జే.ఎఫ్.కు చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అందువలన ఎట్టి పరిస్థితుల్లోనైనా బైలా ప్రకారం నిర్ణయం తీసుకుంటూ, అర్హులైన వారందరికీ సభ్యత్వం కల్పించాలన్నా రు .ఫౌండర్ సభ్య లంటూ కమిటీ క్రిందటి వాయిదాలో జాబితా కోర్టుకు సమర్పించిందని, అసలు ఆ ఫౌండర్ సభ్యులను ఎవరు ఏర్పాటు చేశారో కమిటీ తెలియజేయాల్సి ఉందన్నారు. వి.జే.ఎఫ్. సభ్యుల సభ్యత్వం పై నియమింపబడ్డ కమిటీ నిర్వహించిన స్క్రూట్ ని, జాబితా వెల్లడి అస్తవ్యస్తంగా ఉందని, అసలు సభ్యులు జాబితాను నోటీసు బోర్డు లో పెట్టలేదని, 800 మందికి పైగా జర్నలిస్ట్ ల పేర్లు పెండింగ్ లో పెట్టారని వారికి సమాచారం ఇవ్వలేదని రాంజీ చెప్పారు. అందుకు న్యాయమూర్తి మాట్లాడుతూ అందువలన కమిటీ ఇచ్చిన జాబితాను తాను అంగీకరించడం లేదని తెలియజేశారు. దీంతో మరోసారి పూర్వ కార్యవర్గ కమిటీ న్యాయవాది రాంజీ తన వాదనలు వినిపిస్తూ,అడ్వకేట్ కమిషన్ తో పాటు కమిటీ గా ఏర్పడిన సభ్యులందరికీ నోటీసులు జారీ చేయనున్నట్లు న్యాయమూర్తికి తెలిపారు. కమిటీ నుండి తప్పుకోనున్న మరో ఇద్దరు సభ్యులు.వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సభ్యత్వము కు సంబందించిన విషయం పై పూర్వ కార్యవర్గంపై ఫిర్యాదులు చేసిన వారు ,వారి తరఫున కమిటీ సభ్యులను న్యాయమూర్తి గారి సమక్షంలోచాలా కాలము క్రితమే ఏర్పాటు చేసుకున్న సంగతి తెలిసిందే! వీరికి న్యాయ సలహాలు ఇచ్చేందుకు న్యాయమూర్తి ఒక అడ్వకేట్ కమిషన్ (న్యాయవాదిని) ఏర్పాటు కూడా ఏర్పాటు చేశారు. అయితే కమిటీగా ఏర్పడిన ముగ్గురు సభ్యులు అలాగే అడ్వకేట్ కమిషన్ గా ఏమింపబడ్డన్యాయవాది ఇంతవరకు కాలయాపన చేస్తూ తూతూ మంత్రంగా జాబితా వారి ఇష్టనుసారము తయారు చేసి చేతులు దులిపేసుకునే ప్రయత్నంలో భాగంగా.. ఒక కమిటీ సభ్యుడు ఇప్పటికే తప్పుకు న్న సంగతి తెలిసిందే! మిగతా ఇద్దరు కమిటీ సభ్యులు కూడా తాము తప్పుకుంటున్నట్లు ఈరోజు అడ్వకేట్ కమిషన్ కు తెలియజేసేందుకు లిఖిత పూర్వకంగాహా జరైనప్పటికీ, అడ్వకేట్ కమిషన్ గా నియమం పబడి న్యాయవాది గైర్హాజర్ అవడంతో వారి ప్రయత్నం ఈరోజు జరగలేదు.ఈ దశలో అంగీకరించబోనని న్యాయమూర్తి అన్నారు.. తాంబూలాం సిద్ధం" తన్నుకు చావండి అన్న సామెతగా అనాలోచితంగా, కమిటీ సభ్యుల సమన్వయ లోపంతో వారికి నచ్చిన విధంగా బైలా అమలు చేయకుండా జాబితా సిద్ధం చేయడంతో ఆ జాబితాను న్యాయమూ ర్తికి సమర్పించేందుకు ఎవరు ముందుకు రాలేకపోతున్నారు. ఇప్పటికే అనేక సార్లు ప్రధాన న్యాయమూర్తి జాబితాను నోటీసు బోర్డులో పెట్టి సభ్యులు కు తెలియజేయవ లసిందిగా ఆదేశించినప్పటికీ, ఇంతవరకు పెండింగ్ లిస్టును న్యాయమూర్తికి అందజేయ లేదు. ఒకానొక దశలో ఈ కేసు పట్ల, ఈ కమిటీ తీరుపట్ల న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి విచారణను 23. 10. 2024నకు వాయిదా వేశారు.

## నేత్రపర్వంగా సాగిన శ్రీ స్వామివారి గరుడ సేవ



**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 1 :** శ్రీ వరాహ లక్ష్మినృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో శ్రీ స్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## బీచ్‌రోడ్డులో 'వయోవృద్ధుల' వాకథాన్

- హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యం లో ప్రారంభించిన పోలీస్ కమిషనర్ శంకబ్రత బగ్చ




**స్టాఫ్ రిపోర్టర్, విశాఖపట్నం అక్టోబర్ 01:**ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విశాఖ బీచ్‌లో వాకథాన్ నిర్వహించారు. హెల్ప్ ఏజ్ ఇండియా వయో వృద్ధుల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ ప్రారంభించారు. 'సమాజం అందరి కోసం' థీమ్‌తో వృద్ధులు, పెద్దల్ని గౌరవించండి..అది మన మన సంప్రదాయం..తల్లిదండ్రుల సంరక్షణ మరువకండి..ఎన్నో తరాల అనుభవాన్ని వృద్ధాశ్రమాల పాల్చేయొద్దు..అనే నినాదాలతో బీచ్ సందర్శకులు, వాకర్స్ క్లబ్ సభ్యులు, వృద్ధులు, స్థానికులు యోగా విలేజ్ వరకు నడిచారు. వైఎస్ మెన్ క్లబ్, వైజాగ్ ఎన్‌జీవో ఫోరమ్ సభ్యుల సమక్షంలో హెల్ప్ ఏజ్ ఇండియా ప్రతినిధి, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ మృణాల్ లంకపల్లి మాట్లాడుతూ వృద్ధులకు పటిష్టమైన, సామాజిక భద్రత అవసరమన్నా రు. తల్లిదండ్రుల సంరక్షణ, పోషణా చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు జరిగేందుకు అందరు కృషి చేయాలని కోరారు. సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ చిన్న వయసు నుంచే పెద్దలపై గౌరవం ఉండేలా పిల్లలకు నేర్పించాలన్నారు. స్నేహ సంధ్య సంఘం నుంచి జగదీష్, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు కొత్తూరి మంగపతి రావు, పీకే జోస్ తదితరులు మాట్లాడుతూ విశాఖలో వయోవృద్ధుల సంక్షేమ సంఘాలు మరిన్ని రావాలని, ఇప్పుడున్న సంఘాలు మరింత పటిష్టంగా పని చేయాలని కోరారు.

## అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతున్న 90వ వార్డు





**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 1 :** జీవీఎంసీ 90వ వార్డు అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతుందని కార్పొరేటర్ బొమ్మిడి రమణ అన్నారు. ఎన్ఎస్టిఎల్ నందు ప్రజారోగ్యం మరియు పారిశుధ్యం వార్డ్ కార్యాలయం ఆవరణంలో వార్డ్ ఇన్స్పెక్టర్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో సేవలందించిన పారిశుధ్య కార్మికులకు 90వ వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ బొమ్మిడి రమణ ఘనంగా సత్కరించారు. అదే వార్డు, లక్ష్మీనగర్ శివాలయం నుండి ఫైరింగ్ వాల్ వరకు గల సీసీ రోడ్డు మరియు సిమెంట్ డ్రైన్లు గుంతలు పడి శిథిలావస్థకు చేరుకోవడంతో సమస్యను కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ ఎమ్మెల్యే గణబాబు సూచన మేరకు రూ.17.35 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించడమే కాకుండా నేడు జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏ ఈ వెంకట లక్ష్మీతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, 90వ వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, జీవీఎంసీ సూపర్వైజర్లు కంపర శ్రీను, నాగేశ్వరరావు, అనంత్ మూర్తి, పి శ్రీనివాసరావు, మేస్త్రీ సాయి కుమార్, మలేరియా సూపర్వైజర్ ప్రసన్న , సచివాలయం కార్యదర్శులు, విశాఖ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, స్థానిక నాయకులు పిల్లల మాణిక్యం, కార్మిజ్జి రమణ, శ్రీను పట్నాయక్, కరుణాకర్, గాదు వెంకట లక్ష్మీ, కార్మిజ్జి జ్యోతి, గుమ్మడి రాధ, లత, పలక సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.



## సింహగిరిపై ఘనంగా శ్రీకాంత కృష్ణమాచార్యుల జయంతి ఉత్సవాలు






**అత్యంత వైభవంగా పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహణ**

**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 1 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో శ్రీకాంత కృష్ణమాచార్యుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తిరుమల శ్రీవేంకటేశుని సన్నిధానంలో అన్నమయ్య వలె, భద్రాద్రి రామచంద్ర ప్రభువు సన్నిధిలో గోపన్నవలె, సింహగిరి నరహరి సన్నిధిని కృష్ణమాచార్యులు సంకీర్తనాచార్యుడుగా ప్రసిద్ధుడని తెలిపారు. పుట్టంధువై అక్షరజ్ఞానము లేక నరహరికృపను చూపుతోపాటు అద్భుతమైన వేదశాస్త్ర పురాణేతిహాస వైదుష్యము కలిగి స్వామి ఆజ్ఞతో ఆయనను చాతుర్లక్ష గ్రంథసంకీర్తన వాక్పూజలతో అర్చించిన మహాభక్తుడు, నిగ్రహానుగ్రహదక్షుడు కృష్ణమాచార్యులని, భాద్రపద కృష్ణచతుర్దశి మంగళవారం నాడు శ్రీ కాంత కృష్ణమాచార్యులవారి జయంతి ఉత్సవం వైభవము సందర్భంగా సాయంకాలం నాలుగు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమములు మొదటగా కృష్ణమయ్య సాహిత్యం సంకీర్తనలు నృత్య ప్రదర్శనలు,కోలాటాల ప్రదర్శన అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం 9 గంటలకు శ్రీస్వామివారి ఆలయం బేడా మండపము నందు గల కృష్ణమయ్య విగ్రహం వద్ద దీపారాధనం, పుష్పమాలా సమర్పణం, పదార్చనం, అనంతరము సాయంకాలం 4 గంటల నుండి కొండపైన నాదస్వర వేద మంత్రాలతో కోలాటాలతో శోభాయాత్ర అనంతరము కళ్యాణ వేదిక వద్దకు చేరిన తరువాత ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి పి రాజగోపాల్ కృష్ణమయ్య జీవిత వైభవం- ప్రవచనం, విన్నవించారు తదనంతరం నృత్య ప్రదర్శన చేసిన వారికి ఆలయ సహాయకార్యనిర్వహణాధికారి అధికారి ఎన్ ఆనంద్ కుమార్ పర్యవేక్షణ అధికారి పాలూరి నర్సింగరావు మెమొంటోల్లను అందజేశారు.





## సింహాద్రి ఎన్టిపిసిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం .

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓఅండ్ఎం జిఎం. ఎస్జే డేవిడ్.










**పరవాడ (పెన్ పవర్)అక్టోబర్ 1 :**సింహాద్రి ఎన్టీపీసీలో ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా అక్టోబర్ ఒకటో తేదీన జాతీయ స్వచ్ఛంద రక్తదానం చేసే రోజున రక్తదాన శిబిరం నిర్వహించామని ఎన్ టి పి సి పి ఆర్ ఓ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ టి పి సి జీవన రేఖ హాస్పిటల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎన్టిపిసి ఓ అండ్ ఎం జిఎం ఎస్ జె డేవిడ్ ప్రారంభించారు.ఈ శిబిరంలో వందే భారత్ బ్లడ్ సెంటర్ స్వచ్ఛంద సంస్థ సహాయంతో దాతల నుండి రక్తాన్ని సేకరించారు .ఈ సందర్భంగా రక్తదాన లో పాల్గొన్న వారితో ఓఅండ్ఎం జిఎం డేవిడ్ రక్తదానం ద్వారా పలువురికి ప్రాణాలను కాపాడుతామని అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి సీఎం ఓ కే .విజయ , ఉద్యోగులు,యూనియన్ నాయకులు ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు ఈ శిబిరంలో 35 యూనిట్స్ రక్తాన్ని సేకరించామని తెలిపారు.

## చెకుముకి సైన్స్ పరీక్షలు మండలంలో ప్రశాంతంగా ముగిసాయి -యుటిఎఫ్ మండల కమిటీ



**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 1.** ఆంధ్రప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ మరియు యుటిఎఫ్ సహకారం తో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు టాలెంట్ పరీక్షలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనవరం నందు నిర్వహించిన పరీక్షల్లో జడ్ పిహెచ్ఎస్ మర్రిగూడెం,ఏ హెచ్ ఎస్ రేపాక, జడ్పీహెచ్ఎస్ కూనవరం,విజయ సాధన హైస్కూల్,విక్టోరియా మాంటిసోరీ హైస్కూల్ పాల్గొనడం జరిగింది.ఈ టాలెంట్ పరీక్ష లో ప్రభుత్వ పాఠశాలల నుండి జడ్పీహెచ్ఎస్ మర్రిగూడెం విద్యార్థులు ఎస్ సమీరా,ఏ అభిషేక్,వి లావణ్య, మండల స్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచారు.ప్రైవేట్ పాఠశాలల నుండి విజయసాధన విద్యార్థులు యన్ సౌజన్య ,సిహెచ్ సచిన్,డి.మహాతి మొదటి స్థానం సాధించారు.ఈ చెకుముకి సైన్స్ సంబరాలు టాలెంట్ పరీక్ష లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులందరూ అక్టోబరు 27వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. ప్రశాంతంగా పరీక్షలు జరగడానికి సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పారావు,పాఠశాల సిబ్బందికి యుటిఎఫ్ కూనవరం మండల కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న నాయకులను అభినందించిన టీడీపీ యువగళం




**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 1:** అన్నదేవరపేటలోని అరుంధతి పేటలో సచివాలయ సిబ్బందితో కలిసి పించన్లు చురుగ్గా అందజేసిన బొచ్చు శ్రీను, కొండమంచిలి జాన్ బాబు లను అభినందించిన టీడీపీ యువగళం సభ్యులు. వీరితో పాటుగా ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బొచ్చు శ్రీను మాట్లాడుతూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరుపున పోటీ చెయ్యటానికి సిద్ధంగా ఉన్నానని, ప్రజలు ఎన్డీఏ కూటమి వైపు ఉన్నారని అతను ఆయన యొక్క మనోభావన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువగళం సభ్యులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, కూచిపూడి గణపతి, తొండేపు భరత్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన .ఎస్సై. శ్రీ అవినాష్.



**కాట్రేని కోన పెన్ పవర్ అక్టోబర్ 1.** . అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి .కృష్ణారావు ఆదేశాల ప్రకారం అమలాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ టీ. యస్. ఆర్.కె.ప్రసాద్ మరియు ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో కాట్రేనికోన ఎస్సై శ్రీ అవినాష్ కాట్రేనికోన గ్రామంలోని హైస్కూల్ నందుమహిళ సంరక్షణ, డ్రగ్స్ దుర్వ్యసనం వల్ల కలిగే నష్టాలు, ఆక్సిడెంట్స్ మీద అవగాహన , సైబర్ నేరాల మీద అవగాహన, బాలల మీద లైంగిక వేధింపులు,బాలికల భద్రత గురించి. అలాగే మహిళలకు వినియోగించే చట్టాల గురించి బాల బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమంలో కాట్రేనికోన మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఐ అవినాష్ మరియ వారి సిబ్బంది కాట్రేనికోన గ్రామం జడ్పీ హైస్కూల్ హెడ్ మాస్టర్ మరియు సిబ్బంది మరియ గ్రామ మహిళా సంరక్షణ సిబ్బంధి పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, అక్టోబర్ 1** ప్రకృతి వ్యవసాయ సాగులో పంటలు పండించి వాటిని వినియోగిస్తే ఆరోగ్యకరంగా ఉంటారని మండల టీం లీడర్ దిలీప్ సూచించారు. మంగళవారం జీలుగుమిల్లి వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం ఐ సి ఆర్ పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో వ్యవసాయం సాగు చేసుకోవచ్చని అన్నారు. ఎరువులు వాడకం తో పోల్చితే కొద్దిగా తక్కువ దిగుబడి వస్తుందని అన్నారు. మండలంలోని డ్రోన్ ద్వారా స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వరి, కూరగాయల పంటలు చేయించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయ నీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల ట్రైనర్ ధర్మరాజు, యూనిట్ ఇన్చార్జి బుర్రు నాగేశ్వరరావు, మధు ,కిషోర్, ఐ సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ బ్యాగులు నియంత్రణపై త్వరలో కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్

### నిబంధనల అమలకు 15 రోజులు గడువు




**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ 1:** జిల్లా ప్రధాన కేంద్రంగా భీమవరం పట్టణం స్పష్టంగా కనిపించేంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు.మంగళ స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని షాపులు, రెస్టారెంట్లు యాజమాన్యంతో సమావేశమై ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నియంత్రణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క షాపు యజమాని పొడి, తడి చెత్త వేరువేరుగా రెండు డబ్బాలలో ప్రతిరోజు మధ్యాహ్నం వచ్చే మున్సిపల్ వెహికల్ కు మాత్రమే అందించాలన్నారు. అలా కాకుండా రోడ్డు పక్కన, కాలవల్లో వేస్తే పర్యవేక్షణ అనంతరం చర్యలు ఉంటాయని సూచించారు. ప్రస్తుతం మీ వద్ద ఉన్న క్యారీ బ్యాగుల స్థానంలో సింగిల్ యూజ్ బ్యాగులను వినియోగించడానికి 15 రోజులు గడువును ఇవ్వడం జరుగుతుందని, అనంతరం అమ్మిన వారి పైన, కొన్న వారి పైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటల్స్ లో తయారు చేసే పదార్థాలలో హానికర రంగుల వినియోగం నిషేధం అన్నారు. వాహనాలు నిలుపుదల చేయుటకు పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి తెలియజేయడం జరుగుతుందని అక్కడ మాత్రమే వాహనాలను పార్కు చేయాల్సి ఉంటుందని సూచించారు. ఈ పద్ధతి అమలు లోనికి వచ్చిన అనంతరం తప్పుగా పార్కింగ్ చేస్తే సంబంధిత వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలించడం జరుగుతుందన్నారు. రైతు బజార్లో ధరలకు బహిరంగ మార్కెట్లో ధరలకు వ్యత్యాసం ఎక్కువగా ఉంటుందని, రైతు బజార్లో నిర్ణయించిన ధరలకు మాత్రమే బహిరంగ మార్కెట్లో అమ్మేలా సహకరించాలన్నారు. భీమవరం పట్టణం సుందరీకరణకు ప్రతి ఒక్కరూ సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. అన్ని అంశాల అమలుకు రానున్న 15 రోజులను గడువుగా నిర్ణయించడం జరిగిందని, గడువు ముగిసిన అనంతరం తగిన చర్యలు తీసుకోవడానికి అధికారులను ఆదేశించనున్నట్లు తెలిపారు.

# కిర్లంపూడిలో కాగడాల ర్యాలీ చేపట్టిన జన సైనికులు

### పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్




**జగ్గంపేట( కిర్లంపూడి) పెన్ పవర్, అక్టోబర్ 1 :** కిర్లంపూడి టౌన్ లో మంగళవారం జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. కిర్లంపూడి ఏనుగుల వీధి సెంటర్ నుండి జగపతినగరం గౌరీ పరమేశ్వర ఆలయం వరకు సనాతన ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని నినాదాలతో కాగడాలతో ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తిరుపతి లడ్డు అపవిత్రం చేసినందుకు గాను తమ నాయకుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా మేము గత వారం రోజుల నుంచి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉపవాస దీక్షలు వెంకటేశ్వర ఆలయాల్లో నిర్వహించామన్నారు. జగన్మోహన్ రెడ్డి అన్య మతస్థుడు కాబట్టే తిరుపతి వెళ్లడానికి తిరుపతి ఈవో డిక్లరేషన్ అడుగుతున్నారన్నారు. గతంలో అబ్దుల్ కలాం లాంటి మహోన్నత వ్యక్తులే డిక్లరేషన్ ఇచ్చి తిరుపతి వెళ్లారని, జగన్ రెడ్డికి వెంకటేశ్వర స్వామి మీద నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఇచ్చి తిరుపతి దర్శనం చేసుకోవాలి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లపు దొరబాబు, గంధం ప్రభాకర్, మేడిబోయిన శ్రీను, సూరంపాలెం బాలు, మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ, మొగిలి గంగాధర్, ఎంపీటీసీ దొడ్డా శ్రీను, ఎంపీటీసీ గోకాడ రాజా, నాగు, నల్లల శివ, రాపేటి చిట్టిబాబు, కరుణాకుల సూరిబాబు, ఆరినే రాజేష్, కాయల మణికంఠ, పాలెం బాబీ, రామిశెట్టి రాజు, స్వామి, రాయుడు, పితాని వీరబాబు, సుంకర రాజు, పాఠం శెట్టి తేజ, గోకేడ రమణ, సింహాద్రిపురం బాబ్జి, రమేష్, ఉలిసి శ్రీనివాస్, రేవూరి శ్రీనివాస్, బచ్చల రాజు, కొలిమల్ల ఆదియ, సూరిబాబు, వీరబాబు, పబిరెడ్డి మణికంఠ, మడుగుల బాబ్జి, అప్పికొండ కాళిదాసు, పుర్రె గంగయ్య, చిక్కాల కల్కి భగవాన్, నాగబోయిన శివ, బొండా నందిబాబు, బొండా రమణ, వడ్డాది వీరబాబు, వడ్డాది ఆనంద్, బలిజ సత్యనారాయణ, గనిశెట్టి గంగాధర్, కొట్టేటి గణేష్, ధూళిపూడి దుర్గ, బిందన వికాస్, దూళిపూడి శివ, లంక దుర్గ అయ్యప్ప, గుమ్మల గంగ, చిక్కాల కల్కి రామ్ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లోని అంతర్గత శక్తి యుక్తులను వెలికి తీయడమే చెకుముకి లక్ష్యం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 1:** విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తి యుక్తులను వెలికి తీయడానికి శాస్త్రీయ దృక్పథం విద్య ఆసక్తి అభివృద్ధి కోసం చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే వి వి సత్యనారాయణ తెలిపారు. రంపచోడవరం లోని ఎంపీపీ స్కూల్లో స్థానిక జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సంబరాలు రాత పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షల్లో పాఠశాల స్థాయిలో గెలుపొందిన 11 పాఠశాలలకు చెందిన 33 మంది విద్యార్థులు హాజరయ్యారు .మండల స్థాయి నుండి గెలుపొందిన ప్రభుత్వ పాఠశాల నుండి ఎర్లపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికున్నత పాఠశాల ప్రథమ స్థానం, ప్రైవేటు పాఠశాలల నుండి లెనోవా ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం సాధించారు. ప్రథమ స్థానం పొందిన రెండు జట్లు ఈ నెల 27న జరిగే జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు హాజరవ్వాలని జిల్లా నాయకుడు విశ్వరాజు తెలిపారు .ఈ కార్యక్రమంలో బివిఎస్ రామారావు, వెంగళరావు, లింగన్న, జన విజ్ఞాన వేదిక నాయకులు పాల్గొన్నారు.



# రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలి-సర్పంచ్ శేఖర్ బాబు






**గోపాలపురం,పెన్ పవర్, అక్టోబర్ 1.** రైతుల వ్యవసాయానికి కావలసిన పనిముట్లను రాయితీపై అందచేయాలని గోపవరం గ్రామ సర్పంచ్ యండపల్లి శేఖర్ బాబు అన్నారు.మండలంలోని గోపవరం,గంగోలు గ్రామ పంచాయితీలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఆయా గ్రామాల సర్పంచులు యండపల్లి శేఖర్ బాబు,రాణీ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ ఇరువురు సర్పంచులు మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలన్నారు.రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు ఎరువులు విత్తనాలు యంత్రాలు సబ్సిడీ అందించాలన్నారు.అలా చేయడం వల్ల రైతులు మరింత రెట్టించిన ఉత్సాహంతో పంటలు సాగు చేస్తారన్నారు.అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రాజారావు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తొందర్లో ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. రైతుల అదృష్టం మేరకు వారు పండించిన ధాన్యాన్ని వారు ఇష్టం వచ్చిన రైస్ మిల్లుకు తరలించవచ్చన్నారు. కనీస మద్దతు ధర క్వింటా 2300 ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు.అలా చేయించుకోవడం వల్ల భూమి యొక్క శక్తిసామర్థ్యాలు తెలుస్తాయన్నారు.అలాగే మిత్ర, శత్రు పురుగుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.పురుగు మందుల వాడకం తగ్గించాలన్నారు.సేంద్రీయ వ్యవసాయం గురించి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని చేయాలన్నారు.జీవామృతం వంటి ఎరువుల్ని పంటకి వాడాలన్నారు.అలాంటివి తినడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.అలాగే ఉద్యానవన శాఖ అధికారులు మాట్లాడుతూ ఉద్యానవన పంటలు పండించే రైతులకు రాయితీపై బిందు సేద్యం కు సంబంధించిన పనిముట్లు అందించడం జరుగుతుందన్నారు.పశు అధికారులు మాట్లాడుతూ బస్సు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గంగోలు గోపవరం గ్రామానికి చెందిన రైతులు ఎం గంగాధర్,శ్రీహరి, సుధాకర్,కోడూరి వెంకటరమణ,కోడూరి దుర్గారావు, వ్యవసాయ శాఖ సహాయకులు రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

# 98 శాతం ఇంటింటా ఓటర్ల తనిఖీ పూర్తి

### ఎన్నికల సీఈవోకి వివరించిన కలెక్టర్

**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 1 :** ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా -2025 రూపకల్పన కార్యాకలాపాలపై మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈవో వివేక్ యాదవ్ అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఎన్నికల అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా -2025 రూపకల్పన కార్యాకలాపాలకు సంబంధించి అభ్యంతరాలు స్వీకరణ, పరిశీలన ప్రక్రియ సక్రమంగా చేపట్టడం జరుగుతుందన్నారు.సెప్టెంబర్ 30 నాటికి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,637 పోలింగ్ కేంద్రాల పరిధిలో 16,34,513 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా-2025 రూపకల్పనలో భాగంగా ఏఈఆర్వోల ఆధ్వర్యంలో ఇప్పటివరకు 98 శాతం ఇంటింటా ఓటర్ల తనిఖీ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్.. రాష్ట్ర ఎన్నికల సీఈవోకి వివరించారు. మార్పులు, చేర్పులు, మరణాలకు సంబంధించి 10,608 దరఖాస్తు అందాయని, ఈ దరఖాస్తులను గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈవో వీవీవీఎస్. లక్ష్మణరావు, కలెక్టరేట్ ఎన్నికల డీప్యూటి తహసీల్దార్ ఎం.జగన్నాథం,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల తర్వాతే పాలక మండలి..?

**తిరుమల, అక్టోబరు 1 , పెన్ పవర్:** ఏపీలో నామినేటెడ్ పదవుల కోలాహలం మొదలై వారం గడుస్తోంది. గత వారం 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లను, పాలక మండలి సభ్యుల్నినియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల్లో టిక్కెట్లు దక్కని నాయకులు, పార్టీ కోసం సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న వారిని గుర్తించి వారి అనుభవం, సామర్థ్యానికి తగ్గ పోస్టుల్లో నియమించారు. ఈ క్రమంలో రాష్ట్ర స్థాయి ప్రతినిధులు, కీలకమైన పదవుల నియామకంపై మాత్రం ఉత్కంఠ కొనసాగుతోంది.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశం మొత్తం గుర్తింపు ఉన్న పదవుల్లో ఒకటైన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ పదవిపై ఉత్కంఠ వీడటం లేదు. గత వారమే టీటీడీ ఛైర్మన్ నియామక ప్రక్రియ కొలిక్కి వస్తుందని విస్తృతంగా ప్రచారం జరిగినా చివరి నిమిషంలో అది ఆగిపోయింది. టీటీడీ ఛైర్మన్, పాలక మండలి సభ్యత్వాల కోసం కూటమి నేతల్లో తీవ్రమైన పోటీ నెలకొంది. ఇప్పటికే కొన్ని పేర్లు విస్తృతంగా ప్రచారం జరిగినా టీటీడీ ఛైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనసులో ఏముందో మాత్రం బయట పెట్టడం లేదు.టీటీడీ ఛైర్మన్ పదవిని ఆశిస్తున్న ప్రముఖుల్లో పలువురికి టీడీపీ బాధ్యులు వేర్వేరుగా హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇది కూడా టీటీడీ నియామకం కొలిక్కి రాకపోవడానికి కారణమని చెబుతున్నారు. మరోవైపు తిరుమలలో కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో ఆలయ నిర్వహణ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కల్తీ నెయ్యి వ్యవహారంతో తిరుమల వ్యవహారాలను ప్రక్షాళన చేయాలని కూటమి పార్టీలు బలంగా భావిస్తున్నాయి. మరోవైపు టీటీడీ బాధ్యతల్ని తమకు అప్పగించాలని బీజేపీ కోరినట్టు తెలుస్తోందిటీటీడీ పాలక మండలి సభ్యత్వాల కోసం ఏకంగా ఆ పార్టీకి దాదాపు 250దరఖాస్తులు వచ్చినట్టు చెబుతున్నారు. టీటీడీ పాలక మండలిలో గరిష్టంగా 23మందికి మించి సభ్యులుగా నియమించే అవకాశం ఉండదు. జనసేన, టీడీపీల నుంచి కూడా తీవ్రమైన పోటీ ఉంది. ఓ దశలో పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు పేరు కూడా టీటీడీ ఛైర్మన్ రేసులో వినిపించింది. ఈ ప్రచారాలను పవన్ తోసిపుచ్చారు. నామినేటెడ్ పదవుల వ్యవహారంలో తనపై తీవ్రమైన ఒత్తిడి ఉందని మాత్రం పవన్ స్పష్టం చేశారు. టీటీడీ సభ్యత్వాలు, పదవులు కోసం తనను ఒత్తిడి చేయొద్దని బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.కలియుగ ప్రత్యక్షదైవమైన వేంకటేశ్వరుడి సన్నిధిలో జరుగుతున్న పరిణామాలను గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న నేపథ్యంలో తిరుమల వ్యవహారాల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. అదే సమయంలో కూటమి పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరేలా అందరికి అమోద యోగ్యమైన వ్యక్తిని టీటీడీ ఛైర్మన్ పదవిలో నియమించే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ప్రచారంలో ఉన్న పేర్లతో పాటు మరికొన్ని పేర్లను కూడా ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.టీటీడీ ఛైర్మన్ పదవికి గౌరవాన్ని తీసుకురావడంతో పాటు, పరిపాలనా వ్యవహారాల్లో అనుభవం ఉన్న వారు, రాజ్యాంగ పదవుల్లో పని చేసిన అనుభవం ఉన్న వారిని కూడా టీటీడీ ఛైర్మన్ గా నియమించే అవకాశాలపై సన్నిహితులతో ముఖ్యమంత్రి చర్చిస్తున్నారు. టీటీడీ నిర్వహణలో భక్తిభావం మాత్రమే ఉండాలి. రాజకీయాలకు ఆస్కారం ఉండకూడదని ముఖ్యమంత్రి ఉద్దేశంగా ఉందని చెబుతున్నారు. ప్రతిపక్షాలకు, రాజకీయ ప్రత్యర్థులకు అవకాశం ఇచ్చేలా నియామకాలు లేకుండా చూడాలని చంద్రబాబు భావిస్తున్నట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో తిరుమల వేంకటేశ్వర స్వామి భక్తులుగా ఉన్న ప్రముఖుల పేర్లను పరిశీలిస్తున్నారు. గతంలో టీడీపీలో ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన వారు, సినీ ప్రముఖుల పేర్లను కూడా టీటీడీ ఛైర్మన్ పదవికి పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. సామాజిక సమీకరణల్లో భాగంగా అన్ని సామాజిక వర్గాలకు కూడా పాలకమండలిలో ప్రాధాన్యత ఉండేలా పాలక మండలిని ప్రకటించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. తిరుమల బ్రహ్మోత్సవాలకు ముందే పాలకమండలిని ప్రకటిస్తారా లేదా అనే దానిపై స్పష్టత లేదు.



# లైట్ తీసుకున్న కొడాలి, వల్లభనేని



**విజయవాడ, అక్టోబరు 1, పెన్ పవర్:** శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం వైసీపీని కుదిపేస్తుంది. అసలే ఓటమి భారం ఒకవైపు.. మరోవైపు కీలక నేతల వలసలతో కుంగిపోతున్న ఆ పార్టీ తిరుమల వ్యవహారంలో తనను తాను డిఫెండ్ చేసుకోవడానికి నానా పాట్లు పడుతుంది. దానిపై రెండు సార్లు మీడియా ముందుకొచ్చిన మాజీ సీఎం జగన్ తాను క్రిస్టియన్‌నని ఒప్పుకున్నారు. తిరుమలకు వస్తానని ప్రకటించిన ఆయన డిక్లరేషన్ ఇవ్వడానికి ఇష్టపడక ఏవేవో కారణాలు చెప్పి ఆ యాత్రను కాన్సిల్ చేసుకున్నారు. ఆ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఆలయాల్లో పూజలు చేయాలని పిలుపునిచ్చారు.. అయితే ఆయనకు వీరవిధేయులే దాన్ని పాటించకపోవడంపై పార్టీ శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.తిరుమల లడ్డూ కల్తీ వివాదం వ్యవహారం ముదురుతూ వైసీపీ అందరికీ టార్గెట్ అవుతుంది. దాంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ డ్యామేజ్ కంట్రోల్ చర్యలు మొదలుపెట్టాలని చూశారు. తిరమల స్వామి వారిని దర్శనానికి వస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొండ మీదకు వస్తే ఆయన్ను అధికారులు ఎవరూ డిక్లరేషన్ కోరలేదు. అప్పట్లో హిందూ సంఘాలు, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు చేసిన డిమాండ్లు ఎవరూ పట్టించుకోలేదు. బ్రహ్మోత్సవాలకు జగన్ వచ్చిన సమయంలో దానిపై పెద్ద ఎత్తున చర్చ జరిగినా నాటి ఛైర్మన్‌తో పాటు పలువురు మాజీ మంత్రులు విపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే ఈ సారి డిక్లరేషన్ సమర్పించిన తర్వాతే దర్శనం చేసుకోవాలన్న డిమాండ్ గట్టిగా వినిపించింది.జగన్ తిరుమల యాత్రకు తనకు అనుమతి లేదని నోటీసులు ఇచ్చారని ఇంకేవేవో కారణాలు చెప్పి యాత్రను కాన్సిల్ చేసుకున్నారు. అయితే వివిధ వర్గాల నుంచి పెరుగుతున్న ఒత్తిడితో తన మతం గురించి ప్రస్తావించారు. గతంలో తాను హిందువునే అని చెప్పుకున్న జగన్.. ఇప్పుడు నాలుగు గోడల మధ్య తాను బైబిల్ చదువుతానని ఒప్పుకున్నారు.అయితే డిక్లరేషన్ ఇవ్వడానికి ఇష్టపడని జగన్ తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆ క్రమంలో ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించాలని.. ఆ పూజల్లో వైసీపీ నేతలంతా పాల్గొనాలని జగన్ పిలుపునిచ్చారు. తిరుమల పవిత్రతకు చంద్రబాబు భంగం కలిగించారని.. అందుకే పాప ప్రక్షాళన పేరుతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తామన్నారు వైసీపీ నేతలు.వైసీపీలో జగన్ మనసెరిగి పనిచేసే నాయకులు చాలా మందే ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడ జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చే వీరవిధేయులకు కొదవ ఉండేది కాదు. గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని అలాంటి వారిలో ముందుండే వారు. మొన్నటి ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఓడిపోతున్నారని ఒకవేళ గెలిస్తే బూట్లు తుడుస్తూ ఆయన కాళ్ల దగ్గర పడుంటానని భీభత్సమైన ఛాలెంజ్ చేశారు .. అయితే ఫలితాల తర్వాత గుడివాడ ప్రజలకే పెద్దగా కనిపించడం మానేశారు. తాజాగా వైసీపీ జిల్లా సమీక్షా సమావేశానికి హాజరైన కొడాలి నాని సిట్ విచారణను తప్పుపడుతూ చంద్రబాబు, లోకేష్‌లపై విమర్శలు గుప్పించారు.జగన్ కోసమే పుట్టినట్లు ఉంటుంది కొడాలి నాని వ్యవహారతీరు .. ఎప్పుడూ బొట్టు పెట్టుకుని, మెడ నిండా రుద్రాక్షలతో కనిపించే ఆయన జగన్ పిలుపు మేరకు ఎక్కడా పూజలు చేయలేదు. ఏ ఆలయాన్ని సందర్శించలేదు. ఇక మరో ముఖ్య నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ .. టీడీపీ నుంచి గన్నవరం ఎమ్మెల్యేగా 2 సార్లు గెలిచిన వంశీ రెండో సారి గెలవగానే కొడాలి నాని వెంట వెళ్లి జగన్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు .. ఇక అప్పటి నుంచి టీడీపీ అధినేతని టార్గెట్ చేస్తూ జగన్ పట్ల విధేయత చాటుకుంటూ వచ్చారు. గెలిచాక ఎవరికీ కనిపించకుండా పోయిన వంశీ కూడా తాజాగా కొడాలినానితో కలిసి వైసీపీ ఆఫీసులో కనిపించారు. ఆయన కూడా ఎక్కడా పూజలు నిర్వహించిన దాఖలాలు కనిపించపోవడంతో వైసీపీ శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.తిరుమల వెంకటేశ్వరుడిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వడానికి ఇష్టం లేక జగన్ ఏకంగా తన తిరుమల యాత్రనే రద్దు చేసుకున్నారు. పాప ప్రక్షాళన పూజలకు తిరుమల వెళ్తానన్న ఆయనే దాన్ని క్యాన్సిల్ చేసుకోవడంతో కొడాలి నాని, వల్లభనేని వంశీ కూడా దాన్ని లైట్ తీసుకున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తన తిరుమల యాత్ర రద్దు అయినా.. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు ఆలయాల్లో పూజలు చేయాలని జగన్ సూచించారు. దాంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వైసీపీ నేతలు ఆలయాల్లో హడావుడి చేశారు.అయితే జగన్ ఆదేశాలను కొడాలి నాని, వల్లభనేని వంశీ కనీసం పట్టించుకోలేదు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఆయన మెప్పు కోసం బూతులు, దాడులు, దౌర్జన్యాలతో రెచ్చిపోయిన ఆ ఇద్దరు ఎన్నికలలో పార్టీ ఓటమి తరువాత పూర్తిగా మౌనం వహించారు. ఎంతో అత్యవసరమైతే తప్ప అసలు రాష్ట్రంలోనే కనిపించడం లేదు. తాజాగా తాడేపల్లిలో జగన్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ రివ్యూ మీటింగ్ కు వారిద్దరు హాజరయ్యారు. ఆ సమావేశం తరువాత కొడాలి నాని మీడియాతో మాట్లాడినా ఆయన మాటల్లో మునుపటి ఫైర్ కనిపించలేదు. తెలుగుదేశం, చంద్రబాబుపై విమర్శలు చేయాలి కనుక చేస్తున్నా అన్నట్లుమాట్లాడి మమ అనిపించారు.వల్లభనేని వంశీ అయితే మీడియా ముందు నోరెత్తే ధైర్యం కూడా చేయలేదు. పక్కనున్న మాజీ మంత్రులు నానిలు ఇద్దరు మాట్లాడమని అడిగినా నో అనేశారు. తప్పక వచ్చినట్లు తాడేపల్లి నుంచి డైరెక్ట్‌గా హైదరాబాద్ వెళ్లిపోయారు. కనీసం సొంత నియోజకవర్గం గన్నవరం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఓటమి తర్వాత సొంత నియోజకవర్గాల్లో కేడర్‌ని గాలికి వదిలేసిన ఆ ఇద్దరు ఇప్పుడు జగన్ విషయంలో కూడా డోంట్ కేర్ అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అదే ఇప్పుడు కృష్ణా జిల్లా పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# ప్లాన్ బీలో జనసేన..

**విజయవాడ, అక్టోబరు 1, పెన్ పవర్:** ఏపీలో జనసేన పార్టీ రోజురోజుకు బలోపేతమవుతోందా.. అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పార్టీ క్యాడర్ ను పెంచుకోవడంలో జనసేన ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పవచ్చు. ఏపీలో కూటమి విజయంలో జనసేనదే కీలక పాత్ర అన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే అందుకు కృతజ్ఞతగా.. సీఎం చంద్రబాబు కూడా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం హోదా కల్పించారు. అయితే పాలనా పరమైన అంశాలపై దృష్టి సారించిన పవన్.. పార్టీ క్యాడర్ బలోపేతం చేసుకొనేందుకు కూడా కసరత్తు ప్రారంభించారనే చెప్పవచ్చు. అందులో భాగంగా ఇటీవల పలువురు వైసీపీ నేతలు జనసేన పార్టీలో చేరగా.. వారిని సాదరంగా ఆహ్వానించారు పవన్. ఇప్పటికే బీజేపీ మద్దతు గల జనసేన పార్టీ క్యాడర్ పెంచడంపై వెనుక ఉన్న రహస్యంపై రాజకీయ విశ్లేషకులు చర్చలు సాగిస్తున్నారు.ఏపీ ఎన్నికల సమయంలో ఎలాగైనా వైసీపీని గద్దె దింపడమే లక్ష్యంగా.. జనసేన అధ్యక్షులు పవన్ పూర్తి స్థాయిలో ప్రయత్నించి సఫలమయ్యారు. ఎన్నికల ముందు వరకు బీజేపీతో జతకట్టిన పవన్.. ఎన్నికల సమయానికి టీడీపీని సైతం కలుపుకొని కూటమిగా బలపడ్డారు. ఆ తర్వాత ఎన్నికల ఫలితాలు ఊహించని రీతిలో కూటమికి విజయాన్ని అందించాయి. ఈ ఎన్నికల్లో జనసేన 22 కి 22 స్థానాలు దక్కించుకోవడంతో పార్టీ క్యాడర్ లో ఆనందానికి అవధుల్లేవు. అలాగే రాష్ట్రంలో జనసేనకు ప్రజల మద్దతు ఉందన్న ధీమా సైతం నాయకుల్లో వ్యక్తమైంది. అయితే ప్రస్తుతం డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్.. జనసేన క్యాడర్ పై దృష్టి సారించారు. ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన వైసీపీ నుండి ప్రస్తుతం వలసల పర్వం సాగుతోంది. అయితే పార్టీ మారాలనుకున్న వారు.. టీడీపీ వైపు కాకుండా జనసేన వైపుకు మాత్రమే చూడడం విశేషం. టీడీపీ క్యాడర్ నుండి వ్యతిరేక పవనాలు వీస్తున్న క్రమంలో వైసీపీ నేతలను టీడీపీ అధిష్టానం పార్టీలోకి తీసుకొనేందుకు విముఖత చూపిస్తోంది. కానీ జనసేన మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా.. వైసీపీ నేతలకు పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలుకుతోంది.ఇలా చేరికలతో జనసేన బలోపేతం అవుతుండగా.. క్షేత్రస్థాయిలో జనసేన, టీడీపీ ఛోటా నాయకుల మధ్య అక్కడక్కడా కొంత విభేదాలు బయట పడుతున్నాయి. దీనికి ఉదాహరణే ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని చేరిక. అక్కడ స్థానికంగా టీడీపీ నేతలు వ్యతిరేకిస్తున్నా.. జనసేనలో చేరారు బాలినేని. ఆయన చేరికతో ప్రకాశం జిల్లాలో కొంత టీడీపీ, జనసేన నేతల మధ్య విభేదాలు బయట పడ్డాయి. ఇలా క్షేత్రస్థాయిలో జనసేన చేరికల ఎఫెక్ట్ కనిపిస్తోంది. జనసేన బలోపేతం కావడం పవన్ లక్ష్యం కాగా.. దీని వెనుక వేరే కారణాలు ఉన్నాయా అనేది విశ్లేషకుల అంచనా. ఇప్పటికే బీజేపీతో దోస్తీ గల పవన్ క్యాడర్ ను పెంచుకుంటే బీజేపీకి కూడా రాష్ట్రంలో బలం చేకూరుతుంది.



అలాగే హిందుత్వ వాదాన్ని ఇటీవల పవన్ ఎక్కువగా వినిపిస్తున్నారు. అంటే బీజేపీ నుండి వచ్చిన ఆదేశాలతోనే పవన్? పార్టీ బలోపేతంపై దృష్టి సారించి, హిందుత్వ వాదాన్ని ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్న ప్రచారం సాగుతోంది.ఇలా జనసేన బలోపేతం కావడం టీడీపీ కొంత మైనస్ అనుకున్నా.. నెంబర్-2 ప్లేస్ లో ఉన్న పవన్ వచ్చే ఎన్నికల సమయానికి నెంబర్-1 అయ్యేలా పావులు కదుపుతున్నారా అనే చర్చలు జోరందుకున్నాయి. ఏదిఏమైనా బీజేపీతో సూపర్ దోస్తీ గల పవన్.. మున్ముందు ఏ అంచనాలతో పార్టీని బలోపేతం చేసుకుంటున్నారో కానీ.. టీడీపీకి మాత్రం క్షేత్రస్థాయిలో కొత్త తలనొప్పులు తెస్తుందన్న అభిప్రాయం టీడీపీ నేతల గుండా వినిపిస్తోంది. జనసేన బలాన్ని అందిపుచ్చుకొని బీజేపీ రాష్ట్రంలో అధికారిక పాగా వేయాలని ప్లాన్-బి అమలు చేస్తే.. పవన్ కి సీఎం సీటు ఖాయమే. మరి ఆ దిశ ఈ రెండు పార్టీల అడుగులు పడుతున్నాయా అనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

## ఆ ముగ్గురికే రాజ్యసభ...



**హైదరాబాద్, అక్టోబరు 1, పెన్ పవర్:** బంపర్ మెజార్టీతో గెలిచినా రాజ్యసభ ప్రాతినిధ్యం లేదు. టీడీపీ నేతలు రాజ్యసభలో అడుగు పెట్టాలంటే మరో రెండుమూడేళ్లు వెయిట్ చేయకతప్పని పరిస్థితి. సరిగ్గా ఇదే సమయంలో ముగ్గురు ఫ్యాన్ పార్టీ రాజ్యసభ సభ్యులు..రిజైన్ చేశారు. సీఎం చంద్రబాబు బాబు మార్క్ పాలిటిక్స్‌తో ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయ్యాయి.మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మూడు సీట్లు ప్రస్తుతం ఏపీ అసెంబ్లీలో ఉన్న బలంగా ఉన్న టీడీపీ కూటమికే దక్కనున్నాయి. దీంతో ఇప్పుడు పెద్దల సభకు వెళ్లే ఆ ముగ్గురు కూటమి నేతలు ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.ఏపీ నుంచి 11 మంది వైసీపీ నేతలనే ఎంపీలుగా ఉన్నారు. మొత్తం కోటా అంతా వైసీపీతో భర్తీ అయింది. దాంతో టీడీపీకి ప్రాతినిధ్యం లేదు. ఈ పరిణామంతో నిరాశ చెందిన టీడీపీ అధికారంలోకి రాగానే తన మార్క్ పాలిటిక్స్‌తో పావులు కదిపింది. దానికి తగినట్లుగా వైసీపీ నుంచి రియాక్షన్ వచ్చింది. జగన్ ఎవరి మీద అయితే నమ్మకంతో పదవులు ఇచ్చారో వారే ఫ్యాన్ పార్టీకి బైబై చెప్పి మరీ సైకిలెక్కేందుకు రెడీ అయ్యారు.తమ పదవులను వదిలేసుకున్నారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు సైకిల్ ఎక్కాలనుకుంటే.. ఆర్.కృష్ణయ్య మాత్రం బీజేపీలోకి వెళ్తారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే ఈ మూడు ఖాళీల్లో చంద్రబాబు ఎవరిని తీసుకుంటారనేది చర్చకు దారి తీసింది. మూడు సీట్లు ఖాళీగా ఉంటే నాలుగురైదుగురు నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. టీడీపీకి దక్కే స్థానాల కోసం ఇటీవల ఎన్నికల్లో సీట్లు కోల్పోయిన దేవినేని ఉమా, యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతిరాజు పేర్లు వినిపిస్తున్నాయి.ప్రచారంలో ఎందరి పేర్లున్నా..పెద్దల సభకు వెళ్లే ఆ ముగ్గురిని చంద్రబాబు సెలెక్ట్ చేశారని తెలుస్తోంది. టీడీపీకి రెండు ఎంపీలు, జనసేనకు ఒకటి ఇస్తున్నారని అంటున్నారు. ఆ విధంగా తొలిసారి జనసేన పెద్దలసభలో అడుగు పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. టీడీపీ రెండు, జనసేన ఒకటి తీసుకుంటే బీజేపీ పరిస్థితి ఏంటన్నదానిపై క్లారిటీ లేదు. అయితే బీజేపీకి ఈసారికి నచ్చచెబుతారని ఎమ్మెల్సీ కోటాలో చాన్స్ ఇస్తారని అంటున్నారు.ఇక టీడీపీ దక్కే సీట్లలో ఒకటి మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌కి, మరొకటి విజయనగరం జిల్లాకు చెందిన కేంద్ర మాజీమంత్రి, సీనియర్ టీడీపీ నేత అశోక్ గజపతిరాజుకు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. క్షత్రియ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని అశోక్ గజపతి రాజును తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఇక గల్లా జయదేవ్ వంటి వారు పెద్దలసభలో అవసరమని చంద్రబాబు భావిస్తున్నారట.ఇక జనసేనకు దక్కే ఒకే రాజ్యసభ సీటులో.. నాగబాబును రాజ్యసభకు పంపాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు నేతలు చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో నాగబాబు అనకాపల్లి లోక్‌సభ సీటును ఆశించారు. కూటమి పొత్తుల్లో భాగంగా..అనకాపల్లి నుంచి బీజేపీ సీఎం రమేశ్‌కు టికెట్ ఇచ్చారు.అప్పుడు నాగబాబు సీటు త్యాగం చేశారు కాబట్టి ఇప్పుడాయనకు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పిస్తారని అంటున్నారు. ఇలా మూడు ఎంపీ సీట్లకు గానూ అభ్యర్థులతో సహా ఎంపికలు పూర్తి అయ్యాయని చర్చ జరుగుతోంది. ఇక ఎన్నికల నోటిఫికేషన్ రావడమే ఆలస్యం ఈ ముగ్గురు నామినేషన్లు వేస్తే ఏకగ్రీవం కావడమే కూడా కన్ఫామే అంటున్నారు కూటమి నేతలు.

## తెగని ధర్మవరం పంచాయితీ.....




**అనంతపురం, అక్టోబరు 1, పెన్ పవర్:** ధర్మవరం.. ఈ నియోజకవర్గం ఆసక్తికర రాజకీయాలకు కేరాఫ్. ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ ఇష్యూతో ధర్మవరంలో ఆ రెండు పార్టీల మధ్య గ్యాప్ క్రియేట్ చేస్తుంది. ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లిఖార్జునను తీసుకురావడం..లోకల్ టీడీపీ క్యాడర్‌కు..లీడర్లకు నచ్చడం లేదు. ధర్మవరం బీజేపీ ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి సత్యకుమారే మల్లిఖార్జునను తిరిగి మున్సిపల్ కమిషనర్‌గా తెచ్చారని మండిపడుతున్నారు టీడీపీ నేతలు.ప్రస్తుత ధర్మవరం మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున..గత వైసీపీ హయాంలో కూడా మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశారు. అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అక్రమాలకు మల్లిఖార్జున అండగా నిలిచారని..మున్సిపల్ కమిషనర్ సహకారంతో కేతిరెడ్డి రెచ్చిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే మల్లిఖార్జున తమను ఎంతో ఇబ్బంది పెట్టారని ఆగ్రహంతో ఉంది టీడీపీ క్యాడర్.వైసీపీ కండువా కప్పుకుంటేనే పనులు చేసి పెడతానని హింసించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఏకపక్షంగా వ్యవహరించారని, నామినేషన్లు కూడా వేయనీకుండా అడ్డుకున్నారని..అలాంటి వ్యక్తికి మంత్రి వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కష్టపడి గెలిపిస్తే తమ మాటను లెక్క చేయకుండా..అపోజిషన్‌లో ఉన్నప్పుడు తమను ఇబ్బందిపెట్టిన అధికారిని తిరిగి తీసుకొస్తారా అంటూ మండిపడుతున్నారు టీడీపీ నేతలు.ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున నియామకం కూటమిలో అసంతృప్తికి కారణమైంది. ఈ నియామకాన్ని ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే లేటెస్ట్‌గా ధర్మవరం మున్సిపల్ ఆఫీస్‌లో మంత్రి సత్యకుమార్ రివ్యూ మీటింగ్ పెట్టారు. దీనికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కూడా హాజరయ్యారు.అప్పటికే ఆగ్రహం మీదున్న టీడీపీ శ్రేణులు కమిషనర్‌ను లోపలికి వెళ్లకుండా అడ్డుకునేందుకు రెడీ అయ్యారు. విషయం తెలుసుకున్న సత్యకుమార్ ఎన్డీయే కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున మంత్రి క్యాంప్ ఆఫీస్‌కు చేరుకుని పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో మంత్రి క్యాంప్ ఆఫీస్ దగ్గర ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు కమిషనర్ మల్లికార్జునను వెనుక గేట్ నుంచి బందోబస్తుతో పంపించేశారు.టీడీపీ నేతల రచ్చ ఇలా ఉంటే మంత్రి సత్యకుమార్..మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను వెనకేసుకొచ్చారు. ఆయన సమర్థుడైన అధికారని.. ధర్మవరం అభివృద్ధికి అతడిలాంటి అధికారి అవసరమన్నారు. గత ప్రభుత్వంలో పనిచేశారన్న కారణంతో కొన్ని పార్టీల నేతలు మున్సిపల్ ఛైర్మన్ నియామకాన్ని వ్యతిరేకిస్తున్నారని..ఇది మంచి పద్ధతి కాదంటున్నారు. అధికారులకు రాజకీయాలను ఆపాదించకూడదన్నారు సత్యకుమార్.మరోవైపు ధర్మవరం మున్సిపల్ ఛైర్మన్ నియామకాన్ని వ్యతిరేకించిన పరిటాల శ్రీరామ్.. మంత్రికి అన్ని విషయాలు వివరించామంటున్నారు. మున్సిపల్ కమిషనర్ తీరుతో గతంలో చాలా ఇబ్బందులు పడ్డామని.. వైసీపీ హయాంలో జరిగిన అంశాలకు మల్లికార్జునకు సంబంధం ఉందంటున్నారు.ఈ విషయాలన్నీ మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లామని.. అన్ని అంశాలను పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు కలిసే ఉన్నాయని..చిన్న చిన్న ఇబ్బందులున్నా.. అంతా సెట్ అవుతుందని చెప్పుకొచ్చారు. ఓవరాల్‌గా ధర్మవరం మున్సిపల్ ఛైర్మన్ ఇష్యూ బీజేపీ వర్సెస్ టీడీపీ అన్నట్లుగా మారిపోయింది. ఎట్టి పరిస్థితుల్లో మల్లిఖార్జున నియామకాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదంటున్నారు లోకల్ టీడీపీ లీడర్లు. ఇది ఎటుదారి తీస్తుందోమోనన్న చర్చ జరుగుతోంది.

# ఇంగ్లాండ్‌ను మించిన విధ్వంసం.. 52 ఓవర్లలో టీమిండియా టెస్ట్ విజయం



హైదరాబాద్ పెన్ పవర్: టెస్ట్ క్రికెట్ లో ఇంగ్లాండ్ జట్టుకు దూకుడుగా ఆడతారనే పేరుంది. బజ్ బాల్ గేమ్ అంటూ ప్రపంచానికి కొత్త ఫార్ములా కనిపెట్టి టెస్టులపై ఆసక్తి పెంచారు. ఫలితం ఎలాగున్నా ఇంగ్లాండ్ ఆట తీరులో మార్పు రాలేదు. అయితే భారత్ మాత్రం ఇంగ్లాండ్ ను మించిపోయే ఆట ఆడింది. కాన్పూర్ టెస్టులో బంగ్లాదేశ్ పై విజయం కోసం రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి కేవలం 52 ఓవర్లలో విజయాన్ని సాధించడం ప్రస్తుతం సంచలనంగా మారుతుంది. తొలి ఇన్నింగ్స్ లో భారత్ 34.4 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 285 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఇన్నింగ్స్ రన్ రేట్ 8కి పైగా ఉండడం విశేషం. మ్యాచ్ గెలుపు కోసం ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి విధ్వంసకర ఆట తీరుతో బంగ్లా బౌలర్లను చితక్కొట్టారు. వచ్చిన వారు వచ్చినట్టు చెలరేగి టీ20 గేమ్ ఆడారు. దీంతో బంగ్లాను త్వరగానే రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ కు ఆహ్వానించింది. రెండో ఇన్నింగ్స్ బౌలర్ల చెలరేగడంతో 146 పరుగులకే కుప్పకూలారు. ఆ తర్వాత 95 పరుగుల లక్ష్యానికి కూడా ఎక్కువ సమయం తీసుకోలేదు. 6 రన్ రేట్ తో మ్యాచ్ ను ఫినిష్ చేశారు. తొలి మూడు రోజులు వర్షం కారణంగా 35 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైం ది. రెండు రోజుల్లో ఫలితం అసాధ్యమని అంద రూ భావించారు. అయితే భారత్ అసాధారణ పోరాటంతో చివరి రోజు మ్యాచ్ మూడో సెషన్ కు వెళ్లకుండానే పూర్తయింది. రోజున్నరలోనే అద్భుతం చేశారు. ఇంగ్లాండ్ కంటే దూకుడుగా భారత్ ఆడగలదని.. ఈ విషయాన్ని మరోసారి భారత్ నిరూపించిందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే చివరి రోజు బంగ్లాదేశ్ విధించిన 95 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 3 వికెట్లు కోల్పోయి 14 ఓవర్లలో ఛేజ్ చేసింది. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ (40), కోహ్లీ (24) జాగ్రత్తగా ఆడి భారత్ కు విజయాన్ని అందించారు. రోహిత్ (8), గిల్ (6) విఫలమయ్యారు. దీంతో భారత్ సిరీస్ ను 2-0 తేడాతో గెలుచుకుంది. తొలి మూడు రోజుల తర్వాత డ్రా ఖాయమన్న దశలో చివరి రెండు రోజులు రోహిత్ సేన అసాధారణంగా పోరాడి గెలిచింది.

# ఆస్ట్రేలియా అండర్-19పై అత్యంత వేగంగా సెంచరీ.. 13 ఏళ్ల భారత ఆటగాడు వైభవ్ సంచలన రికార్డ్

### ఆస్ట్రేలియా అండర్-19తో చెన్నైలో అనధికారిక టెస్ట్

### 58 బంతుల్లో సెంచరీ నమోదు

### రెండు బంతుల తేడాతో మెయిన్ అలీ ఆల్‌టైం రికార్డు మిస్



హైదరాబాద్ పెన్ పవర్: భారత అండర్-19 ఆటగాడు వైభవ్ సూర్యవంశీ సంచలనం సృష్టించాడు. చెన్నైలో నిన్న ఆస్ట్రేలియాపై జరిగిన అనధికార టెస్టు మ్యాచ్‌లో అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసి రికార్డు పుస్తకాల్లో తన పేరు నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ కేవలం 58 బంతుల్లోనే సెంచరీ నమోదు చేశాడు.13 ఏళ్ల వైభవ్ తొలి రోజు సోమవారం మెరుపు వేగంతో 81 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.నిన్న రెండో రోజు 81 పరుగులతో బ్యాటింగ్ ప్రారంభించిన వైభవ్ మొత్తంగా 58 బంతుల్లో తొలి సెంచరీ నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. రెండు బంతుల తేడాతో మొయిన్ అలీ ఆల్‌టైం రికార్డును చేజార్చుకున్నాడు. అండర్-19 టెస్టుల్లో శ్రీలంకపై 2005లో మొయిన్ అలీ 56 బంతుల్లోనే సెంచరీ చేశాడు.

# హిట్ మ్యాన్ కెప్టెన్సీ అదిరింది.. ఫీల్డ్ సెట్‌లో రోహిత్ మ్యాజిక్




హైదరాబాద్ పెన్ పవర్: కాన్పూర్ టెస్టులో చివరి రోజు రోహిత్ శర్మ తనదైన కెప్టెన్సీతో ఆకట్టుకున్నాడు. బంగ్లాదేశ్ ను త్వరగా ఆలౌట్ చేయడంలో రోహిత్ తీసుకున్న నిర్ణయాలు.. చేసిన మార్పులు ఫలించాయి. ముఖ్యంగా ఫీల్డ్ సెట్ లో అదరగొట్టాడు. బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ మోమినుల్ హక్ కు అద్భుతమైన ఫీల్డ్ సెట్ ను విధించాడు. మోమినుల్ పదే పదే స్వీప్ షాట్ కు ప్రయత్నిస్తుంటే రోహిత్ తన వ్యూహాలను మార్చాడు. అశ్విన్ బౌలింగ్ లో చుట్టూ ఫీల్డర్లను ఉంచాడు. అటాకింగ్ ఫీల్డ్ సెట్ తో ఒత్తిడిలో పడేశాడు.స్లిప్, షార్ట్ కవర్, షార్ట్ లెగ్, లెగ్ స్లిప్ లో ఫీల్డర్లను ఉంచాడు. దీంతో మోమినుల్ హక్ తీవ్ర ఒత్తిడిలో లెగ్ స్లిప్ లో రాహుల్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. సాధారణంగా లెగ్ స్లిప్ లో ఫీల్డర్ ను ఉంచడం అరుదు. కానీ రోహిత్ నిర్ణయం ఫలించింది. అంతేకాదు బౌలింగ్ కు జడేజాను సరైన సమయంలో తీసుకొచ్చాడు. అతను ఐదో రోజు తన తొలి ఓవర్లోనే రెండో బంతికి శాంతోను ఔట్ చేశాడు. దీంతో రోహిత్ పై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తుంది. దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ రోహిత్ కెప్టెన్సీని కొనియాడాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే చివరి రోజు బంగ్లాదేశ్ విధించిన 95 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 3 వికెట్లు కోల్పోయి 14 ఓవర్లలో ఛేజ్ చేసింది. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ (40), కోహ్లీ (24) జాగ్రత్తగా ఆడి భారత్ కు విజయాన్ని అందించారు. రోహిత్ (8), గిల్ (6) విఫలమయ్యారు. దీంతో భారత్ సిరీస్ ను 2-0 తేడాతో గెలుచుకుంది. తొలి మూడు రోజుల తర్వాత డ్రా ఖాయమన్న దశలో చివరి రెండు రోజులు రోహిత్ సేన అసాధారణంగా పోరాడి గెలిచింది.



SIIMA రెడ్ కార్పెట్‌పై టాలీవుడ్ స్టార్స్ స్టైలిస్ట్‌గా కనిపిస్తారు

# నీల్ - ఎన్టీఆర్.. ఆంధ్రవాలా తరహాలోనే కానీ..



హైదరాబాద్ పెన్ పవర్: యంగ్ టైగర్ ఎన్టీఆర్ రాబోయే సినిమాల లైనప్ దేనికదే డిఫరెంట్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. కచ్చితంగా అంతకుమించి అనేలా ఉంటాయని ఇప్పటికే అనేక రకాల కథనాలు వైరల్ అయ్యాయి. ఇక 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా ఇప్పటికే భారీ అంచనాలు రేపుతోంది. అఫీషియల్ గా లాంచ్ అయిన ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనుల్లో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. ఈ సినిమా ఒక పీరియాడిక్ డ్రామా అని ఒక హింట్ అయితే ఇచ్చారు. లేటెస్ట్ గా వినిపిస్తున్న మరొక టాక్ ఏమిటంటే.. ఈ చిత్ర కథనం బంగ్లాదేశ్ నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. అలాగే ఈ కథలో ఎన్టీఆర్ బంగ్లాదేశ్ కు వలస వెళ్ళిన తెలుగు సమాజం కోసం నిలబడ్డ వ్యక్తిగా కనిపించబోతున్నారు. గతంలో ఆంధ్రావాలా సినిమా కూడా ముంబై బ్యాక్ డ్రాప్ లో ఇదే తరహా లైన్ తో వచ్చింది. ముంబైలో ఉండే తెలుగు వారి కోసం నిలబడే లీడర్ గా రెండు భిన్నమైన పాత్రల్లో ఎన్టీఆర్ నటించాడు. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. %ూశ్రీంశీ =ముఎ% - 'రోజా' ఫేం మధుబాల కుమార్తెలు.. ఇండస్ట్రీ షేకింగే! అయితే నీల్ యాక్షన్ డోస్ తో మరింత హై లెవెల్లో ఇలాంటి కథను చూపించగలడని టాక్. ఎన్టీఆర్ నటన చాలా పవర్ ఫుల్‌గా ఉంటుందని, ఆ క్యారెక్టర్‌కి సంబంధించిన భారీ ఎమోషనల్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని తెలుస్తోంది. ఎన్టీఆర్‌ని మాస్ లుక్ లో పవర్‌ఫుల్ పాత్రలో చూసేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అలాగే, ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయికగా నటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ తన గత సినిమాలకు వర్క్ చేసిన బృందాన్ని కూడా ఈ సినిమాకి రిపీట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. రవిబస్రూర్ సంగీతం అందించనుండగా, భువన్ గౌడ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాకి మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మాణం బాధ్యతలు చేపట్టారు. %ూశ్రీంశీ =ముఎ% - అట్లీ మల్టీస్టారర్.. సెట్టయితే బీభత్సమే.. ఎన్టీఆర్ ఇటీవల 'దేవర' విజయంతో మంచి హిట్ కొట్టాడు, ఇప్పుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో మరో హిట్ కోసం సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం 'వార్ 2' షూట్‌లో బిజీగా ఉన్న ఎన్టీఆర్, ఈ కొత్త సినిమా కోసం త్వరలోనే షూటింగ్ షెడ్యూల్ ప్రారంభించనున్నాడు. ఇక ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. మరి బంగ్లాదేశ్ నేపథ్యంతో తెలుగు వలసలను ఆధారంగా తీసుకుని తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ డ్రామా ఎంతటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



ఓనమ్‌ను అందంగా జరుపుకుంటారు అందాలు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com